ఘనంగా శోభాయాత్ర

విజయనగర ఉత్సవాలకు శ్రీకారం చుట్టిన మంత్రి బొత్స సత్యనారాయణ

విశాలాంధ్ర-విజయనగరం టౌన్ : మన సంస్కృతి, సంప్రదాయం, కళలను ప్రతిబింబించేలా విజయనగరం పట్టణంలో శోభాయాత్ర ఘనంగా జరిగింది. విజయనగరం ఉత్సవాల శ్రీకారం చుడుతూ, ఉత్తరాంధ్ర కల్పవల్లి శ్రీ పైడితల్లి అమ్మవారి ఆలయం నుంచి కోట, సింహాచలం మేడ మీదగా గురజాడ కళాక్షేత్రం వరకు ఆదివారం భారీ ర్యాలీ నిర్వహించారు. అమ్మవారి గుడి వద్ద మంత్రి బొత్స సత్యనారాయణ ర్యాలీని ప్రారంభించిన అనంతరం, కోట దగ్గర్నుంచి ర్యాలీలోని కళారూపాల ప్రదర్శనను తిలకించారు. సుమారు 71 కళారూపాలు, అంశాలతో ఈ ర్యాలీ సాగింది. ర్యాలీలో చిన్నారుల రోలర్ స్కేటింగ్, అమ్మవారి ఘటాలు, వేద పండితుల వేదోచ్చరణ, పవిత్ర నాదస్వరం, ఎన్సిసి బృందాల కవాతు, విద్యార్థుల ప్రదర్శనలు, థింసా నృత్యం, తప్పెట గుళ్ళు, కోలాటాలు, బిందెల నృత్యం, చెక్కభజనలు, గంగిరెద్దులు, బాక్సింగ్, వెయిట్ లిఫ్టింగ్, పులి వేషాలు, సాము గరిడీలు తదితర కళారూపాల ప్రదర్శనతో పాటు, వివిధ ప్రభుత్వ శాఖలు, స్వచ్ఛంద సంస్థలు, విద్యాసంస్థల ప్రతినిధులు, విద్యార్థులు పెద్ద ఎత్తున ప్రదర్శనలో పాల్గొన్నారు.గురజాడ కళాక్షేత్రంలో జరిగిన ప్రారంభోత్సవ కార్యక్రమంలో రాష్ట్ర విద్యా శాఖ మంత్రి బొత్స సత్యనారాయణ మాట్లాడుతూ, మన సంస్కృతి సంప్రదాయం, కళల పరిరక్షణకు ఇటువంటి ఉత్సవాలు దోహదపడతాయని పేర్కొన్నారు. పండుగకు వచ్చే లక్షలాదిమంది భక్తులు ఎటువంటి ఇబ్బందులకు గురికాకుండా అన్ని రకాల ఏర్పాట్లను చేసినట్లు తెలిపారు. అన్ని వర్గాల సంక్షేమానికి ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి కృషి చేస్తున్నారని, ఆయనకు ఆ పైడితల్లమ్మ వారి ఆశీస్సులు సదా ఉండాలని ఆకాంక్షించారు.డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్ర స్వామి మాట్లాడుతూ, వివిధ కళల్లో నిష్ణాతులు, ప్రావీణ్యం ఉన్న వారి ప్రోద్బలంతో, పెద్దల ఆదేశాలకు అనుగుణంగా, మన సంప్రదాయ కళలను ప్రోత్సహించేందుకు ఈ ఉత్సవాలను నిర్వహిస్తున్నామని చెప్పారు. వివిధ కళారూపాలతో, కళాకారులతో పట్టణానికి కొత్త శోభ వచ్చిందని పేర్కొన్నారు. అత్యంత వైభవంగా మూడు రోజులు పాటు ఉత్సవాలను నిర్వహించేందుకు సంకల్పించామని, దీనికి అన్ని వర్గాలు సంపూర్ణంగా సహకరించాలని కోరారు. జిల్లా కలెక్టర్ నాగలక్ష్మి మాట్లాడుతూ,

మన కలలు సంస్కృతి, సంప్రదాయాల ప్రదర్శనకు ఇదొక గొప్ప అవకాశం అని పేర్కొన్నారు. ప్రజా ప్రతినిధులు, అధికారులు, స్వచ్ఛంద సంస్థలు, విద్యార్థులు, అందరి భాగస్వామ్యంతో అన్ని వర్గాలను అలరించే విధంగా ఉత్సవాలను, ఉత్సవ కార్యక్రమాలను రూపొందించడం జరిగిందని చెప్పారు.జిల్లా పరిషత్ చైర్పర్సన్ మజ్జి శ్రీనివాసరావు మాట్లాడుతూ, విజయనగరం ఉత్సవాలు మన వైభవానికి, సంస్కృతికి ప్రతిబింబాలని పేర్కొన్నారు. ప్రజల సంక్షేమానికి అత్యధిక ప్రాధాన్యత ఇవ్వడమే కాకుండా, సంస్కృతి, కళలు, సంప్రదాయాల పరిరక్షణకు ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఎంతగానో కృషి చేస్తున్నారని చెప్పారు. ప్రభుత్వం సంపూర్ణ సహకారంతో ఉత్సవాలను అత్యంత ఘనంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు చేశామని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో విజయనగరం మేయర్ వెంపడాపు విజయలక్ష్మి, డిప్యూటీ మేయర్ లయ యాదవ్, ఎస్పీ దీపికా పాటిల్, జాయింట్ కలెక్టర్ మయూర్ అశోక్, అసిస్టెంట్ కలెక్టర్ వెంకట త్రివినాగ్, వివిధ వేదికలు, కార్యక్రమాల ఇన్చార్జులు సుధాకరరావు, రాజ్ కుమార్, వి.టి . రామారావు, ఇతర అధికారులు, శాఖల సిబ్బంది, స్థానిక ప్రజాప్రతినిధులు, నగర ప్రముఖులు, నాయకులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

ఆనందగజపతి ఆడిటోరియంలో

అలరించిన సాంస్కృతిక కార్యక్రమాలు

- సంగీత కళాశాలలో ఆకట్టుకుంటున్న పుష్ప ప్రదర్శన

- వీక్షించిన మంత్రివర్యులు

విశాలాంధ్ర-విజయనగరం: విజయ నగర ఉత్సవాల్లో భాగంగా ఆనందగజపతి ఆడిటోరియంలో నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు అలరిస్తున్నాయి. మహారాజా సంగీత కళాశాల అద్వర్యంలో శాస్త్రీయ నృత్యాలు, శాస్త్రీయ సంగీతం, జానపద సంగీత కార్యక్రమాలు ప్రారంభం అయ్యాయి. రెండు రోజుల పాటు సుమారు 40 బృందా లు ప్రదర్శన ఇవ్వనున్నాయి. ఈ ప్రదర్శనలను మంత్రివర్యులు బొత్స సత్యనారాయణ, ఉప సభాపతి కోలగట్ల వీరభద్రస్వామి , జిల్లా పరిషత్ చైర్మన్ మజ్జి శ్రీనివాసరావు, జిల్లా కలెక్టర్ నాగలక్ష్మి, జాయింట్ కలెక్టర్ మయూర్ అశోక్, ఎస్.పి దీపిక తదితరులు వీక్షించారు. అనంతరం కళాకారులను సన్మానించి మెమెంటో లను అందజేశారు.

ఆకట్టుకుంటున్న పుష్ప, ఫల ప్రదర్శనలు

మహారాజ సంగీత కళాశాలలో ఏర్పాటు చేసిన పుష్ప ఫల ప్రదర్శన ను మంత్రివర్యులు ప్రారంభించారు. ఈ ప్రదర్శన విజ్ఞానందం కంగా, నాయనానందకరంగా ఉందని మంత్రి పేర్కొన్నారు. ఈ ప్రదర్శన లో ఫ్రెష్ ఫ్లవర్స్, డ్రై ఫ్లవర్స్, వెజిటబుల్ కార్వింగ్, సైకథ శిల్పం, నర్సరీ తదితర మొక్కలను ప్రదర్శించారు. ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన సెల్ఫీ పాయింట్ పలువురుకు ఆకర్షిస్తోంది. పూలు, మొక్కలతో తయారు చేసిన భారత దేశం మాప్ , పూల పుట్టగొడుగులు, కాఫీ మగ్ విత్ కప్, పూలతో చేసిన పలు రకాల పక్షులు, జంతువులు బార్బీ డాల్ , వాటర్ ఫౌంటెన్, పెద్దల్లో పిల్లల్లో ఆనందాన్ని నింపుతున్నాయి.

ప్రతి విద్యార్థి గ్రంథాలయం ను ఉపయోగించుకోవాలి

విశాలాంధ్ర-తెర్లాం: తెర్లాం మండలంలో ప్రతి విద్యార్థి గ్రంథాలయం ను ఉపయోగించుకోవాలని స్థానిక గ్రంథాలయ అధికారి సి.హెచ్ కృష్ణమూర్తి తెలిపారు. ఆదివారం స్థానిక గ్రంథాలయం లో చదవడం మాకిష్టం అనే కార్యక్రమంలో భాగంగా విద్యార్థిని, విద్యార్థులు చేత బాలమిత్ర కథలు, భలే ఉపాయం, చదువు అనే ఆట, కథలు చదివించడం , చెప్పడం జరిగింది అని మరియు చిల్డ్రన్స్ క్లబ్‌లో భాగంగా విద్యార్థులకు క్విజ్‌పోటీలు నిర్వహించడం అయింది. ఈ కార్యక్రమానికి 12 మంది విద్యార్థులు పాల్గొన్నారు.

ఉచిత వైద్య శిబిరానికి విశేష స్పందన

విశాలాంధ్ర-బొబ్బిలి: మండలం గొంగాడవలస గ్రామ సేవాసమితి ఆధ్వర్యంలో ఆదివారం మహాత్మా గాంధీ క్యాన్సర్ హాస్పిటల్, విశాఖ వారిచే నిర్వహించిన ఉచిత వైద్య శిబిరానికి రోగులను లభించింది. ఈ వైద్య శిబిరంలో 100మంది రోగులకు క్యాన్సర్ పరీక్షలు నిర్వహించినట్లు మహాత్మా గాంధీ ఆసుపత్రి వైద్యులు డాక్టర్ సుభద్ర, డాక్టర్ శ్వేత మరియు డాక్టర్ రమ్య లు తెలిపారు. 26 మందికి వెల్ స్కోప్ పరికరం ద్వారా ఓరల్ కాన్సర్ గర్భసయి ముఖద్వారా క్యాన్సర్ గుర్తించే పిఏపీ సమీర్ 17 మందికి పరీక్షలు చేశారు. కార్యక్రమంలో గ్రామ సేవాసమితి సభ్యులు శంకరరావు, యువత పాల్గొన్నారు.

రాష్ట్రంలో అరాచక పాలన

టిడిపి పోలిట్ బ్యూరో సభ్యురాలు గుమ్మడి సంధ్యారాణి

విశాలాంధ్ర-మెంటాడ : మండలంలో అమరాయివలస, కైలాం గ్రామాల్లో మండల టిడిపి అధ్యక్షులు చలుమూరి వెంకట్రావు ఆధ్వర్యంలో తెలుగుదేశం పొలిట్ బ్యూరో సభ్యురాలు గుమ్మడి సంధ్యా రాణి ముఖ్యఅతిథిగా రచ్చబండ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా భవిష్యత్ గ్యారెంటీ ఇది బాబు షూరిటీ కరపత్రాలు ఇంటింటికి తిరిగి పంపిణీ చేశారు. జగన్ రెడ్డి చేపడుతున్న ప్రజా వ్యతిరేక విధానాలను ఎండగట్టారు. రాష్ట్రంలో అరాచక పాలన సాగుతుంది అని అన్నారు. చంద్రబాబు ను కక్షపూరితంగా అరెస్టు చేశారని ఆయన మరల రాష్ట్రానికి ముఖ్యమంత్రి అవుతేనే రాష్ట్రం గాడిలో పడుతుందని రాష్ట్ర ప్రజల ముఖంలో ఆనందం చూస్తారని ఆమె అన్నారు. జగన్ రెడ్డి పాలనలో నిత్యవసర సరుకులు ఆకాశాన్ని అంటుతున్నాయని అన్నారు.కార్యక్రమంలో గొర్లె ముసలి నాయుడు, గెద్ద అన్నవరం, కుంటినవలస రమేష్, యాసరపు రామునాయుడు, కోరిపిల్లి చిన్నమనాయుడు, యువ నాయకులు గెద్ద కాశి, గురునాయుడు, రెడ్డి ఆదినారాయణసతీవాడ నారంనాయుడు, రెడ్డి ఎర్రినాయుడు ,తదితరులు పాల్గొన్నారు.

సచివాలయం పరిధిలో చెత్తబుట్టల పంపిణీ

విశాలాంధ్ర-గజపతినగరం: మండలంలోని గుడివాడ గ్రామ సచివాలయ పరిధిలో గ్రామ సర్పంచ్ ఎంబ్రాపు రామునాయుడు ఆధ్వర్యంలో గ్రామ ప్రజలకు చెత్తబుట్టల పంపిణీ కార్యక్రమం చేపట్టారు. అనంతరం ఆయన మాట్లాడుతూ వీధుల్లో చెత్తను వేయకుండా ఇంటి వద్దనే చెత్త బుట్టలలో వేసి చెత్త బండి వచ్చిన వెంటనే వారికి అందించి సహకరించాలని అలాగే ఈ విధంగా చేయడం వల్ల గ్రామంలో పారిశుద్ధ్య కార్యక్రమం ఉండదని అన్నారు ఈ కార్యక్రమంలో గ్రామ కార్యదర్శి ఊర్మిళ మరియు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

భక్తులతో సంయమనం పాటించండి

విధి నిర్వహణలో బాధ్యతగా వ్యవహరించండి

ఎస్పీ ఎం.దీపిక

విశాలాంధ్ర-విజయనగరం టౌన్: విజయనగరం ఉత్సవాలు, శ్రీ పైడితల్లమ్మ అమ్మవారి తొలేళ్ళు, సిరిమానోత్సవం పండుగ సందర్భంగా బందోబస్తు నిమిత్తం వివిధ జిల్లాల నుండి విచ్చేసిన పోలీసు అధికారులు, సిబ్బందికి నిర్వహించాల్సిన విధి నిర్వహణ,తీసుకోవాల్సిన భద్రత చర్యలపై జిల్లా ఎస్పీ ఎం. దీపిక దిశా నిర్దేశం చేసారు. బందోబస్తు మరియుభద్రత విధులు నిర్వహించేందుకు జిల్లా కేంద్రంకు విచ్చేసిన పోలీసు అధికారులు, సిబ్బందితో పోలీసు పరేడ్ గ్రౌండులో జిల్లా ఎస్పీ సమావేశమయ్యారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ ఎం.దీపిక మాట్లాడుతూ పండగను తిలకించేందుకు వివిధ ప్రాంతాలు, రాష్ట్రాల నుండి ప్రజలు, భక్తులు జిల్లాకు వచ్చే అవకాశం ఉన్నందున ఎవ్వరితో గొడవపడవద్దన్నారు. భక్తులు, ప్రజలతో మాట్లాడే సమయంలో సంయమనం పాటించాలని, ఏదైనా ఇబ్బందులు తలెత్తితే మీకు ఇన్చార్జ్‌గా వ్యవహరించే అధికారుల దృష్టికి తీసుకొని వెళ్ళాలన్నారు. సమస్యను సానుకూలంగా, సామరస్యపూర్వకంగా పరిష్కరించే విధంగా అధికారులు, సిబ్బంది చొరవ చూపాలన్నారు. ప్రతీ ఏడాది నిర్వహించే పండగ బందోబస్తు విధులేనని ఎవ్వరూ విధి నిర్వహణలో నిర్లక్ష్యంగా వ్యవహరించ రాదన్నారు. ప్రతీ ఏడాది బందోబస్తు విధులను రెండు షిఫ్టుల్లో నిర్వహించేవారని, సిబ్బంది సౌలభ్యం, విధి నిర్వహణలో ఖచ్చితత్వం కోసం ఈ ఏడాది మూడు షిఫ్టుల్లో బందోబస్తు విధులు నిర్వహించే విధంగా చర్యలు చేపట్టామన్నారు. ఎవరూ ఏ తరహా విధులు నిర్వహించాలో ఇప్పటికే సిబ్బంది, అధికారులకు అవగాహన కల్పించామన్నారు. ఏమైనా సందేహాలు, సలహాలు ఉంటే తన దృష్టికి తీసుకొని వస్తే పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని స్పష్టం చేసారు. సిరిమానోత్సవంలో ప్రైజర్ పాయింట్లు అయిన పాత సోనియా జంక్షన్, కస్పా జంక్షన్, గురజాడ రోడ్డు వంటి ప్రాంతాల్లో అదనపు సిబ్బందిని నియమించామన్నారు. సిరిమాను వెంట అనధికార వ్యక్తులు తిరగకుండా క్లియరెన్సు పార్టీలను ఏర్పాటు చేసామన్నారు. డిఎస్పీ స్థాయి అధికారిని ప్రత్యేకంగా నియమించి, ఆయన పర్యవేక్షణలో ముగ్గురు సిఐలు పని చేసే విధంగా చర్యలు చేపట్టామని తెలిపారు. క్షేత్ర స్థాయిలో బందోబస్తు ఏర్పాట్లును స్వయంగా పర్యవేక్షించిన జిల్లా ఎస్పీ బందోబస్తు నిమిత్తం బందోబస్తు ఏర్పాటు చేసిన ప్రతీ పాయింట్ను జిల్లా ఎస్పీ ఎం.దీపిక స్వయంగా పర్యవేక్షించారు. సిరిమాను తిరిగే మూడు లాంతర్లు నుండి కోట జంక్షన్ మధ్య ప్రాంతాలను, ఆలయం పరిసర ప్రాంతాలు, హుకుంపేట నుండి ఆలయం మధ్య సిరిమాను తరలించే ప్రాంతాలను జిల్లా ఎస్పీ మరియు ఇతర పోలీసు అధికారులు సందర్శించారు. హుకుంపేట నుండి సిరిమాను, పూజారి తరలింపులో ఎటువంటి ఆలస్యం లేకుండా చూడాలని అధికారులను జిల్లా ఎస్పీ ఆదేశించారు. క్షేత్ర స్థాయిలో బందోబస్తు నిర్వహించే అధికారులు, సిబ్బంది విధులు గురించి అడిగి తెలుసుకొని, వారి సందేహాలను క్షేత్ర స్థాయిలోనే నివృత్తి చేసారు. షిఫ్ట్ డ్యూటీలకు హాజరయ్యే అధికారులు,సిబ్బంది తప్పనిసరిగా సమయపాలన పాటించాలన్నారు. శ్రీ పైడితల్లి అమ్మవారి దర్శనం కోసం ఆలయం వెనుక భాగం నుండి ఎవ్వరినీ, ఎట్టి పరిస్థితుల్లోను అనుమతించవద్దని జిల్లా ఎస్పీ ఎం. దీపిక అధికారులను ఆదేశించారు.ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ అస్మా ఫర్హీన్, పార్వతీపురం మన్యం అదనపు ఎస్పీ ఓ. దిలీప్ కిరణ్, డిఎస్పీలు ఆర్.గోవిందరావు, పి.శ్రీధర్, ఎ.ఎస్.చక్రవర్తి, ఆర్.శ్రీనివాసరావు, డి.విశ్వనాథ్, ఎల్.మోహనరావు, వీరకుమార్, మురళి, డి.ఆర్.సి, రెడ్డి, వి. వెంకట అప్పారావు, యూనివర్స్, పలువురు సిఐలు, ఎస్ఐలు, ఇతర పోలీసు అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

పైడితల్లమ్మ పండుగకు ప్రత్యేక బస్సులు

ఆర్టీసీ డిపో మేనేజర్ రమేష్

విశాలాంధ్ర - శృంగవరపు కోట: శృంగవరపుకోట ఆర్టీసీ డిపో నుంచి విజయనగరం శ్రీ పైడితల్లి అమ్మవారి పండుగను పురస్కరించుకొని భక్తుల సౌకర్యార్థం ప్రత్యేక బస్సులు నడుపుచున్నట్లు స్థానిక డిపో మేనేజర్ కె.రమేష్ తెలిపారు. స్థానిక విలేకరులతో ఆయన మాట్లాడుతూ ఈ ప్రత్యేక బస్సులు ఆదివారం నుంచి అందుబాటులో ఉంటాయన్నారు. ఎస్.కోట నుండి జామి మీదుగా విజయనగరం, ధర్మవరం మీదుగా విజయనగరం మరియు కొత్తవలస మీదుగా విజయనగరంనకు భక్తుల రద్దీని బట్టి ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. ఇంతే కాకుండా ఎస్. కోట నుండి విశాఖ వెళ్ళు ప్రయాణికుల కొరకు 30.10.2023 ఉదయం 04.00 గంటలకు కొత్తగా ఒక అల్ట్రా డీలక్స్ బస్సును, అలాగే విశాఖ నుండి ఎస్.కోట మీదుగా అరకు వెళ్లుటకు కూడా ఉదయం 04.45 గంటలకు బయలుదేరునట్లు, ఒక అల్ట్రా డీలక్స్ బస్సును సోమవారం నుంచి ప్రారంభిస్తున్నట్లు తెలియచేసారు. కావున ఈ సదవకాశాన్ని వినియోగించుకుని ఆర్టీసీ అభివృద్ధికి సహకరించవలసినదిగా డిపో మేనేజర్ కె.రమేష్ విజ్ఞప్తి చేశారు.

మహారాజశ్రీ శృంగవరపుకోట జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో

O.S 150/16

బిట్వీన్
S.B.I-ADB-S.Kota ...వాది
అండ్
సలాది వెంకయ్యమ్మ వగైరా.. ప్రతివాదులు

దావా నోటీసు

టు :
D2 సలాది రామకృష్ణ, S/o లేటు వెంకట్రావు, వెంకటరమణపేట, ఎస్.కోట మండలం, విజయనగరం జిల్లా.
D3 సలాది రమణ, S/o వెంకటరావు, డిటో అడ్రస్.

మీ తల్లియును పై దావాలో 1వ ప్రతివాది అయిన సలాది వెంకయ్యమ్మ వాది బ్యాంకులో తే **31-03-2012** దీని వ్యవసాయపు మదుపుల నిమిత్తు రూ. 62,000/-లు బదులు తీసుకుని సదరు ఋణము **రూ.62,000/-** ఎస్.బి.ఐ వడ్డీ రేటుకు 2.75% తక్కువ కనీస వడ్డీ 12.25% చెల్లించుటకు అంగీకరిస్తూ వాది పేర ఒక అగ్రిమెంట్ వ్రాసియుండెను. 1వ ప్రతివాది **21-01-2015**దీన వాది పేర ఎక్నాలెడ్జిమెంట్ కూడా వ్రాసియుండెను. సదరు బాకీ చెల్లించమని ఎన్ని పర్యాయాలు డిమాండ్ చేసినను చెల్లించలేదు. దావా దాఖలు చేసిన తేదీ నాటికి రూ. 80,835/-లు బాకీపడి యుండెను. సదరు బాకీ ఆమె తీర్చనందున వాది పై దావా సదరు సొమ్ము రాబట్టుటకు దాఖలు చేసి యుండెను. దావా నడుచుచుండగా ఆమె గతించెను.ఆమెకు ఇరువురు వారసులై యున్నందున మిమ్మల్ని పై దావాలో 2, 3 ప్రతివాదులుగా చేర్చబడమైనది. కాగా సదరు బాకీ మీరు చెల్లించనిచో ఆమె కుటుంబస్తులపై డిక్రీ పొంది సదరు బాకీ రాబట్టుకొనడమగును. ఈ దావా వాయిదా నిమిత్తం శృంగవరపుకోట వారి కోర్టులో **01-11-2023**దీన ఉదయం **10.30** గంటలకు మీరు స్వయంగా గానీ లేదా పూర్తి వివరాలుతో మీ తరపు న్యాయవాది గానీ హాజరు కావాలని వాది నోటీసు పూర్వకంగా తెలియపరుస్తున్నారు. లేనియెడల మీ పరోక్ష మందు ఈ దావాలో వాది డిక్రీ పొంది మీ నుండి బాకీని రాబట్టెదరు.

శృంగవరపుకోట
20-10-2023 మండా కామేశ్వరరావు
న్యాయవాది, శృంగవరపుకోట,
విజయనగరం జిల్లా.
సెల్ :9441013505

పార్వతీపురం మన్యం

సామాజిక సాధికార బస్సు యాత్ర ను జయప్రదం చేయండి

- నాలుగు నెలల్లో రాష్ట్రంలో ఎన్నికలు

- సాధికార యాత్ర సన్నాహక సభలో మంత్రి బొత్స

విశాలాంధ్ర-సాలూరు రూరల్: వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ పిలుపుతో నవంబర్ 8 వ తేదీన సాలూరు లో జరగబోవు సామాజిక సాధికార యాత్రను జయప్రదం చేయాలని వైసీపీ రీజనల్ కో ఆర్డినేటర్,విద్యాశాఖ మంత్రి బొత్స.సత్యనారాయణ పిలుపునిచ్చారు.ఆదివారం సాయంత్రం సాలూరు బైపాస్ రోడ్ దగ్గర బుడా లే అవుట్ లో ఉపముఖ్యమంత్రి రాజన్నదొర అధ్యక్షతన నియోజకవర్గ విస్తృతస్థాయి సమావేశం నిర్వహించారు. ఈ సమావేశ ముఖ్యఉద్దేశాన్ని రాజన్నదొర వివరించారు.ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా వైకాపా రీజనల్ కో ఆర్డినేటర్,మంత్రి బొత్స హాజరయ్యారు. ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ మ్యానిఫేస్టో లో పొందు పరిచిన హామీలలో 99శాతం హామీలు నెరవేర్చిన ఘనత ఈఎం జగన్మోహన్ రెడ్డి కే దక్కు తుందన్నారు. వైకాపా ప్రభుత్వ పాలనలో సంక్షేమ పథకాల రూపంలో సాలూరు నియోజకవర్గానికే 1200 కోట్ల రూపాయలు నాలుగున్నరేళ్ల కాలంలో మంజూరు చేశారన్నారు. దళారీల వ్యవస్థ లేకుండా నేరుగా ప్రజల ఖాతాలోనికి పథకాలు చేరుతున్నాయన్నారు. టీడీపీ హయాంలో అభివృద్ధి జరగలేదన్నారు. వచ్చే ఎన్నికలతో తెదేపా కనుమరుగు కాకతప్పదని జోస్యం చెప్పారు. చంద్రబాబు స్కిల్ డెవలప్మెంట్ కేసులో తప్పుచేసి పట్టు బడితే తెదేపా వారు అన్యాయంగా, అక్రమంగా అరెస్ట్ చేశారని సింపతి కోసం ప్రచారం చేస్తున్నారన్నారు. గత ప్రభుత్వం హయాం లో గ్రాఫిక్ లు, జిమ్మిక్కులు తప్ప పేదవానికి న్యాయం జరగలేదన్నారు.అందుకే ప్రజల విశ్వాసాన్ని చూరగొనలేకపోయారని తెలిపారు.వైకాపా ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాల వలన అన్ని వర్గాల ప్రజలు సంతృప్తిగా ఉన్నారన్నారు.నాలుగు నెలల్లో ఎన్నికలు వస్తున్నాయి కాబట్టి మనమంతా గేర్ మార్చి అభివృద్ధి, సంక్షేమం లో మరింత ముందుకు దూసుకు పోవాలని పిలుపునిచ్చారు.పనిచేసుకుంటూ పోతే ప్రతీ ఒక్క కార్యకర్త కి పదవులు వాటంతట అవే వస్తాయన్నారు. జిల్లా పరిషత్ చైర్మన్ మజ్జి. శ్రీనివాసరావు మాట్లాడుతూ సాలూరు నియోజకవర్గం లో నకిలీ గిరిజనుల ద్వారానే ప్రతిపక్షాలు పరిపాలన కొనసాగించేవారన్నారు. దివంగత ముఖ్యమంత్రి రాజశేఖరరెడ్డి, ప్రస్తుత ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి హయాంలో నిజమైన గిరిజనుడికి న్యాయం జరిగిందన్నారు. అనంతరం ప్రసంగించిన స్థానిక ఎమ్మెల్యే,ఉపముఖ్యమంత్రి రాజన్నదొర ప్రసంగం యాస,ప్రాసలతో అందరని ఆకట్టుకొంది.ఆపుబాబు నాటకం..నీ మాటలన్నీ బూటకం.. జగనే మా నమ్మకం..జగన్ వెంటే జనం జనం అని నినదించారు. 2014 లో చంద్రబాబు అబద్ధపు హామీలతో అధికారంలోకి వచ్చి మ్యానిఫేస్టో లో పెట్టిన 600 హామీలలో ఏ ఒక్క హామీని అమలు చేయలేదన్నారు. నవంబర్ 8వ తేదీన సాలూరు లో జరగబోవు సాధికార యాత్రను జయప్రదం చేయాలని కోరారు.ఈ కార్యక్రమం లో జిల్లా వైకాపా అధ్యక్షుడు పరీక్షత్ రాజు, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్‌పర్సన్ రెడ్డి పద్మావతి, నాలుగు మండలాల ప్రజా ప్రతినిధులు, కార్యకర్తలు పాల్గొన్నారు..

వర్షాభావ పరిస్థితులతో కర్షకుల కంటకన్నీరు

- వరిపంట ఎండిపోవడంతో ఆందోళనలో అన్నదాతలు

- పెట్టుబడి పూర్తయ్యాక జరిగిన నష్టంతో బెంబేలు



విశాలాంధ్ర-గరుగుబిల్లి: ఆరుగాలాలు ఎంతో శ్రమించి వరి పంట పండిస్తున్న అన్నదాతలు ఆందోళనకు గురవుతున్నారు. వర్షాబావ పరిస్థితులు నేపథ్యంలో వరి పంటలు ఎండి పోతుండడంతో రైతులు తీవ్ర ఆందోళన కు గురవుతున్నారు. వరి పంటలు పండిం చేందుకు దాదాపు పెట్టుబడులు పూర్తయ్యాయని అయితే గడిచిన నెల రోజుల నుంచి

వరుణుడు కరుణించకపోవడంతో ప్రస్తుతం పంటలు పూర్తిస్థాయిలో ఎండి పోయాయి. ఎన్నో వ్యయప్రయాసలకు ఓర్చి రైతులు పండిస్తున్న పంటలు చేతికందే వరకూ నమ్మకం లేకపోవడంతో తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మండల పరిధిలోని పలు గ్రామాల్లో వర్షాధారంతో వరిపంటలను రైతులు పండిస్తున్నారు. అయితే వర్షాలు కురవని కారణంగా ప్రస్తుతం వరి పంటలు ఎండిపోయాయని గరుగుబిల్లి, పెద్దూరు, గొట్టివలస గొల్లవానివలస, తులసిరామి నాయుడు వలస, తదితర గ్రామాలకు చెందిన రైతులు తెలిపారు. ఆయిల్ ఇంజన్లతో నీరుకట్టి వరి పంటలను కాపాడుకుందాం అనుకున్నా చెరువుల్లో నీరులేని కారణంగా వరి పంటలకు నీరు కట్టలేని పరిస్థితి ఏర్పడిందని పేర్కొన్నారు. అదేవిధంగా కొంకడివరం, పెద్దూరు, తదితర గ్రామాల్లో చెరువుల్లో వున్న కొద్దిపాటి నీరును ఆయిల్ ఇంజిన్‌లతో వరిపంటలకు నీరు కడుతున్నారు. ప్రస్తుతం చెరువులో ఉన్న నీరు చాలదని రైతులు తెలిపారు. ఇప్పటికే చాలా వరకు వరి పంటలు ఎండిపోయాయని ప్రస్తుతం వర్షాలు కురిసిన ఎందుకు పనికిరావని కొంకడివరం గ్రామానికి చెందిన రైతులు అప్పలనాయుడు, అల్లు సింహాచలంలు తెలిపారు. ఇప్పటికైనా వ్యవసాయ శాఖ ఉన్నతాధికారులు పట్టించుకుని వరిపంటలు ఎండిపోయిన పంట పొలాలను పరిశీలించి నష్టాలకు గురైన రైతులను ఆదుకోవాలని ఆయాగ్రామాల రైతులు కోరుతున్నారు.

హెచ్.ఐ.వి, ఎయిడ్స్ నియంత్రణపై యువజన ఉత్సవాలు

గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు

విశాలాంధ్ర- పార్వతీపురం: భారత ప్రభుత్వ జాతీయ ఎయిడ్స్ నియంత్రణ కార్యక్రమంలో భాగంగా యువతలో హెచ్ఐవి/ఎయిడ్స్‌పై అవగాహన కల్పించేందుకు యువజన ఉత్సవ కార్యక్రమాలను సెప్టెంబరు నెలలో నిర్వహించడం జరిగింది. యువజన ఉత్సవాలలో విద్యార్థిని విద్యార్థులకు జిల్లా స్థాయిలో 5కె రెడ్ రన్-మారథాన్, జిల్లా స్థాయి క్విజ్ పోటీలు నిర్వహించారు. ఈపోటీలలో విజేతలకు శనివారం జిల్లా వైద్య ఆరోగ్య శాఖ కార్యాలయంలో జిల్లా లెప్రసీ, ఎయిడ్స్, టి.బి నియంత్రణ అధికారి డాక్టర్ ఎ.శ్యామ్ కుమార్, జిల్లా ఇమ్యునైజేషన్ అధికారి(డిఐఒ) డాక్టర్ టి. జగన్మోహన రావు, జిల్లా విద్యా శాఖ ఎడి ఎమ్. రామ జ్యోతి చేతుల మీదుగా సర్టిఫికెట్స్, ప్రైజ్ మనీ చెక్ రూపంలో అందజేశారు. ఇందులో గెలుపొందిన పది మంది విద్యార్థులను జిల్లా ఎయిడ్స్ నివారణ, నియంత్రణ సంస్థ రాష్ట్ర స్థాయి పోటీలకు పంపుతుందని తెలియజేశారు. హెచ్ఐవి/ఎయిడ్స్ పట్ల ప్రజల్లో మరింత అవగాహన కల్పించేందుకు ఇటువంటి కార్యక్రమాలు ఎంతగానో దోహదపడతాయని అన్నారు. క్విజ్ విభాగంలో మొదటి స్థానంలో పార్వతీపురం విద్యార్థులు ప్రైజ్ రూ. 5000/-, రెండవ స్థానంలో జియ్యమ్మవలస విద్యార్థులు ప్రైజ్ రూ. 4000/-, మూడవ స్థానంలో కొమరాడ విద్యార్థులు ప్రైజ్ రూ. 3000/- , నాల్గవ స్థానంలో గుమ్మ లక్ష్మీపురం విద్యార్థులు ప్రైజ్ రూ. 2000/- గెలుపొందారు. 5కె-రెడ్ రన్ విభాగంలో మొదటి స్థానంలో గుమ్మలక్ష్మీపురం ఐటిఐ విద్యార్థి బి. సోమేష్ ,ప్రైజ్ రూ.10,000/- , రెండవ స్థానంలో పార్వతీపురం జి.జె కళాశాల విద్యార్థి ఆర్.నాని రూ.7000/- , 3,4,5,6 స్థానాల్లో పార్వతీపురం ఎస్ విడి కళాశాల విద్యార్థులు గెలుపొంది 3వ స్థానంలో కె.శివసాయి ప్రైజ్ రూ. 5000/- తర్వాత స్థానాల్లో వారికి వెయ్యి చొప్పున గెలుపొందారు. వీరికి అధికారులు, సిబ్బంది అభినందనలు తెలిపిన ప్రోత్సహించారు. ఈ కార్యక్రమములో జిల్లా ప్రోగ్రామ్ మేనేజర్ పి.బాలాజీ, డిస్ట్రిక్ట్ అకౌంట్ అసిస్టెంట్ శ్రీనివాస్, వైద్య సిబ్బంది జయగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

పట్టణంలో గజరాజు హల్‌చల్

రాత్రి వేళల్లో గస్తీ పెంపు : జిల్లా అటవీ అధికారి ప్రసూన

విశాలాంధ్ర-పార్వతీపురం : శనివారం అర్ధరాత్రి ప్రాంతంలో బలిజిపేట మండలం నుండి 40కిలో మీటర్ల దూరం ప్రయాణం చేసిన హరి అనే ఒంటరి ఏనుగు పార్వతీపురం పట్టణంలో టౌన్ రైల్వే స్టేషన్ వద్ద హల్ చల్ చేసి పలు వీదుల్లో తిరిగి వేకువజామున మూడు గంటల ప్రాంతంలో తిరిగి పట్టానాన్ని విడిచి గోపాలపురం వైపు వెళ్ళింది.అంతా ప్రశాంతంగా నిద్రిస్తున్న సమయంలో రావడంతో ఎక్కడా ఎటువంటి నష్టాన్ని కలిగించక పోవడంతో పట్టణ ప్రజలు ఊపిరి పీల్చుకున్నారు.ఏనుగు సంచారంపై ఆదివారం నుండి రాత్రి వేళల్లో గస్తీ (పెట్రోలింగ్) పెంపు చేశామని జిల్లా అటవీ అధికారి జి.ఏ.పి ప్రసూన తెలిపారు.ఆదివారం ఆమె ఒక ప్రకటనను విడుదల చేశారు. శనివారం అర్ధరాత్రి ఒంటరి ఏనుగు "హరి" సుదూర ప్రాంతం ప్రయాణం చేసి పార్వతీపురం పట్టణం మీదుగా కొత్తదారిలో అంకులవలస చేరుకుందని అన్నారు.17 మంది ఏనుగు ట్రాకర్లు రెండు బృందాలుగా రేయింబవళ్ళు నిశితంగా పర్యవేక్షిస్తున్నారని డిఎఫ్ఓ చెప్పారు. ఎటువంటి సంఘటనలు జరగకుండా అటవీ శాఖ రాత్రి వేళల్లో ప్రత్యేక బృందాలతో గస్తీ పెంచినట్లు తెలిపారు. ఏనుగు కొత్త ప్రాంతాల గుండా సంచరిస్తుందని, ఎవరూ బయట నిద్ర పోరాదని ఆమె విజ్ఞప్తి చేశారు. సాయంత్రం 6 గంటలనుండి ఉదయం 6 గంటలవరకు ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, ముఖ్యంగా ప్రయాణించే సమయంలో పూర్తి సమాచారం పొందాలని ఆమె సూచించారు. రైల్వేట్రాక్ ల సమీపంలో ఏనుగులు సంచరించడంతో రైల్వేశాఖను కూడా అప్రమత్తం చేశామని ఆమె అన్నారు. ఏడు ఏనుగుల గుంపు గొట్టివలస నుండి దలైవలస మెట్టకు వెల్లాయని, దలైవలస చుట్టుప్రక్కల ప్రజలు అప్రమత్తంగా ఉంటూ అటవీశాఖ క్షేత్ర స్థాయి సిబ్బందికి సహకరించాలని ఆమె కోరారు. ఏనుగుల సంచారంపై సమాచారం ఉంటే పార్వతీపురం ఫారెస్ట్ సెక్షన్ అధికారి 9493399467, ఏనుగుల పర్యవేక్షణ విభాగం అటవీ రేంజ్ అధికారి 9440821237 ఫోన్ నంబర్లకు అందించి ప్రజల భద్రతకు, సురక్షతకు చర్యలు తీసుకొనుటకు సహకరించాలని ఆమె కోరారు.

ఆర్టీసీ ఎంప్లాయిస్ యూనియన్ నిరసన

విశాలాంధ్ర-పాలకొండ: స్థానిక బస్ డిపో వద్ద ఎంప్లాయిస్ యూనియన్ ఆధ్వర్యంలో ఇటీవల 26వ తేదీన బెంగళూరు నుండి విజయవాడ వస్తున్న ఆటోనగర్ డిపో డ్రైవర్ రామ్ సింగుపై కావలి లో సుమారు 14 మంది దాడి చేసి చంపడానికి ప్రయత్నం చేసినం దున, ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు ఆదివారం పాలకొండ బస్ డిపో వద్ద ఉదయం 4 గంటల నుండి నల్ల బ్యాడ్జీలతో విధులకు హాజరై, మధ్యాహ్న భోజన విరామ సమయంలో గేటు మీటింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ హారను కొట్టి బైకు సైడ్ అడిగినందున, కొంతమంది దుండగులు, రామ సింగ్ నీ, అన్యాయంగా కొట్టి చంపడానికి ప్రయత్నించిన వారిపై తగు చర్యలు తీసుకొని కఠినంగా శిక్షించాలని, ప్రభుత్వం తక్షణమే దీనిపైన తగు యాక్షన్ తీసుకోవాలని, అలాగే ఆర్టీసీ ఉద్యోగస్తులకు రక్షణ కల్పించాలని, జోనల్ కార్యదర్శి బాసూరి కృష్ణమూర్తి డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమం డిపో కార్యదర్శి వారాడ వెంకటరమణ అధ్యక్షతన జరిగింది.ఈ సమావేశంలో ఇతర సంఘాల నుండి, బివి రమణ, ఎంఆర్ మూర్తి పాల్గొన్నారు. అలాగే ఎంప్లాయిస్ యూనియన్ నాయకులు, యెల్లు మాంతి రామకృష్ణ పాత్ర, కే వెంకటి, బీజీరావు, ఎల్ దామోదర నాయుడు, డి.ఎస్.రావు ,ఎస్సార్ కుమార్ ,పివి కుమార్ ,ఐఎస్ రావు, కే సందీప్ ,ఏ సంగయ్య జీవి బాబు, వి గోవిందరావు ,కేఎస్ రావు ,ఏ రాజారావు, కేకే రావు, బి రమేష్, సూరి, ఐ రమణ, రాజబాబు, లక్ష్మి, సన్యాసిరావు, అధిక సంఖ్యలో పాలకొండ, డిపో ఎంప్లాయిస్ యూనియన్ ఉద్యోగస్తులు భారీ సంఖ్యలో పాల్గొని నిరసన కార్యక్రమాలు తెలియజేశారు.

అమృతకలశ యాత్రలో వేపాడ బీజేపీ అధ్యక్షుడు

ట్రైన్ లో ఢిల్లీ పయనం

విశాలాంధ్ర-వేపాడ: నా మట్టి నా దేశం అమృతకలశ యాత్రలో భాగంగా భారతీయ జనతా పార్టీ ఆదేశం మేరకు వేపాడ మండల బీజేపీ అధ్యక్షులు గోకేడ మహేష్ అమృత కలశ పాత్రతో ఆదివారం ఢిల్లీ బయలు దేరారు. అమరవీరులు, పుణ్య మాతృమూర్తులను గౌర వించడం కోసం శృంగవరపుకోట నియోజక వర్గంలోని ఎస్ కోట, వేపాడ, కొత్తవలస, జామి, లక్కవరపుకోట మండలాల్లోని అన్ని గ్రామ పంచాయతీలలో సేకరించిన మట్టిని వివిధ కలశాలలో భద్రపరిచి వాటిని మండల బీజేపీ అధ్యక్షులు గోకేడ మహేష్ బీజేపీ కార్యకర్తల సారథ్యంలో ఆదివారం ట్రైన్ లో ఢిల్లీ తరలించారు. సోమవారం నాడు ఢిల్లీలోని జవహర్ లాల్ నెహ్రూ స్టేడియంలో జరిగే నా మట్టి నా దేశం సభలో అమృతకలశాలను ప్రదర్శించనున్నట్లు మహేష్ తెలిపారు.

ఆకట్టుకున్న నాటికలు, ఏకపాత్రాభినయంలు

విశాలాంధ్ర-విజయనగరం టౌన్ : విజయనగరం ఉత్సవాల్లో భాగంగా స్థానిక గురజాడ కళాక్షేత్రంలో ప్రదర్శించిన ఏకపాత్రాభినయాలు, సాంఘిక నాటకాలు ఎంతగానో ఆకట్టుకున్నాయి. వివిధ సామాజిక అంశాలపై స్థానిక నాటక సమాజాలు ప్రదర్శించిన అమ్మో బొమ్మ, రుణాలభంధం, ఒక రాక్షసుడి కథ, ఆఖరి ఉత్తరం, శిక్ష, పుటుక్కు జరజర డుబుక్కుమే నాటికలు ఆలోచింపజేశాయి. చాసో స్మారక భవనంలో ప్రదర్శించిన ఏకపాత్రలు అలరించాయి. ఈ కార్యక్రమాలను వేదిక ఇంచార్జీ, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ డి.వెంకటేశ్వరరావు, ఉత్సవ కమిటీ సభ్యులు ఎస్.ఎస్.ఎస్.ఎస్.వి.ఆర్.ఎం.రాజు తదితరులు పర్యవేక్షించారు.

ఎవరి మెప్పుకోసం ఈ డ్రైనేజీ కాలువ నిర్మాణం!

- ఎవరి స్వార్థం కోసం ఈ నిధులు వ్యయం
- ఉన్న కాలువను విడిచి మరో కాలువ నిర్మాణం
- గడపగడప నిధులు దుర్వినియోగం
- చోద్యంచూస్తున్న పంచాయితీ అధికారులు

విశాలాంధ్ర-వేపాడ: అధికార వైసిపి ప్రజలకు అందిస్తున్న సంక్షేమ పథకాలు మాట ఎలా ఉన్నా గ్రామాలను అభివృద్ధి చేయడంలో కాస్త వెనుకబడిందని గ్రామాల్లో ప్రజలు కోడై కూస్తున్న సంగతి తెలిసిందే. ఈ తరుణంలో రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంతో ప్రతి నియోజకవర్గ ఎమ్మెల్యే ఆ నియోజకవర్గ పరిధి లో గల ప్రతి సచివాలయంలో గల ప్రతి గడపకు వెళ్లి ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను వివరించాలని అలాగే ఆ గ్రామంలో అవసరమైన పనుల అభివృద్ధికి అవసరమైన నిధులను విడుదల చేసి పనులు చేయించాలని సత్సంకల్పంతో ముఖ్యమంత్రి దృష్టి సారిస్తే ఆ నిధులను ప్రజా అవసరాలను దృష్టిలో పెట్టుకొని సరైన పనులకు వినియోగించాలని ప్రభుత్వ ఆదేశాలు ఉన్నప్పటికీ కొందరు అధికార పార్టీ నాయకులు వారి స్వార్థ రాజకీయాలకు ఆ నిధులను దుర్వినియోగపరుస్తున్నట్లు కనిపిస్తుంది.

మండలంలోని వావిలపాడు గ్రామంలో గొల్లపేట నుండి బీసీ కాలనీ మీదుగా హై స్కూల్ వరకు గల ప్రధాన వీధిగా పేరొందిన ఈ వీధికి గ్రామంలో 80 శాతం గ్రామంలో ఇల్లుల నుండి డ్రైనేజీ నీరు లింకు రోడ్ల డ్రైనేజీ ద్వారా ఈ ప్రధానవీధికి చెందిన డ్రైనేజీ ద్వారా గ్రామ దిగువనగల యర్రా బంధలోకి చేరుతుంది. ప్రస్తుతం గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా విడుదలైన రూ.4.90 లక్షల నిధులతో 150 మీటర్ల పొడవునా మీటరు వెడల్పుతో ఈ ప్రధాన వీధిలో డ్రైనేజీ నిర్మాణం చేపట్టి పనులు పూర్తి కావస్తున్నాయి. అదే ప్రధానవీధిలో 2012లో నాటి కాంగ్రెస్ ప్రభుత్వహయాంలో అప్పటి పంచాయతీ పాలకులు డ్రైనేజీ నిర్మాణం చేసి గ్రామంలో గల నీరు దిగువకు పోయేలా చేశారు. ప్రస్తుత పాలకులు స్వార్థపూరిత విధానంతో ఎవరి మెప్పు కోసమో గాని ఆ కాలువను విడిచి వీధి వెడల్పును కుదించి మరో డ్రైనేజీ నిర్మాణం చేపట్టడం గడపగడప నిధులు దుర్వినియోగపరచడమేనని గ్రామస్తులు ఆక్షేపిస్తున్నారు. ప్రస్తుత పంచాయితీ సర్పంచ్ గతంలో కూడా పంచాయితీ పాలకులుగా ఉన్నప్పుడు ఆ డ్రైనేజీలో ఏనాడు పూడిక తీయకపోవడం వల్ల లింకు రోడ్లో నుండి వచ్చే పూడికతో ఆ కాలువ పూడ్చుకుపోయింది. అయితే నాటి పాలకులు ప్రధాన వీధి వెడల్పు తగ్గకూడదనే మంచి ఆలోచనతో రెండవ ప్రక్క కాలువకు సరిపడా స్థలం విడిచి సిసి రోడ్డు వేస్తే మరలా గడపగడప నిధులతో సిసి రోడ్డు రెండవ పక్క కాకుండా మరలా డ్రైనేజీ ఉన్న వైపే డ్రైనేజీ నిర్మించడం ఎంతవరకు సమంజసమో అధికారులకే తెలియాలి. కాగా గతంలో నిర్మించిన డ్రైనేజీ ఆక్రమణకు గురి అయిందని నెపంతో మరల ఈ డ్రైనేజీ చేపడుతున్నట్లు పాలకులు అంటున్నట్లు గుసగుసలు వినిపిస్తున్నాయి. డ్రైనేజీ ఆక్రమనకు గురైతే ఆక్రమణలు తొలగించి పాత డ్రైనేజీ కూడికలు తీస్తే సరి పోయేది కదా, ఈ నిధులు అనవసరంగా ఖర్చు చేయడమేమిటని వారు అధికార పార్టీ నాయకులు చేతిలో అధికారం ఉంది కదా వారు ఏంచేసినా చెల్లి పోతుం దనే చేస్తున్నరని పలువురు విమర్శలు గుప్పిస్తున్నారు. కాగా ఉన్న వీధులను వెడల్పు తగ్గించుకుంటే ఉత్తరోత్తర అవసరమన్నప్పుడు వీధులు వెడల్పు అయ్యే అవకాశం లేనందున ఇప్పుడు వెడల్పులు తగ్గించడం ఎందుకని గ్రామస్తులు అంటున్నారు. అలాగే ఈ నిధులు చాలాకపోతే పంచా యతీ నుండి నిధులు ఖర్చు చేసేందుకు సిద్ధమవుతున్నట్లు తెలుస్తుంది. ఏదిఏమైనా ప్రధాన వీధిలో వీధి వెడల్పు తగ్గడమే కాకుండా ఉన్న డ్రైనేజీని విడిచి మరో డ్రైనేజీ చేపట్టడంతో గడపగడప నిధులు దుర్వినియోగం చేయడమేనని వారి స్వార్థంతో చేసే పనుల వలన గతంలో ఖర్చుచేసిన నిధులు వృధాకాక తప్పదని అలాగే ప్రస్తుత పనులు నాణ్యత లోపం కూడా ఉందని గ్రామస్తులు బహిరంగంగా విమర్శిస్తు న్నారు. ఇప్పటికైనా పంచాయతీ ఉన్నతాధికారులు స్పందించి నిధుల దుర్వినియోగంపై చర్యలు చేపట్టాలని పలువురు గ్రామస్తులు కోరుతున్నారు. లేనిపక్షంలో జిల్లా ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్తామని గ్రామస్తులు అంటున్నారు. ఈ విషయమై ఆర్డబ్ల్యూఎస్ జేఈ దేవి, ఇంజనీరింగ్ అసిస్టెంట్ సురేష్ లను వివరణ కోరగా... గడప గడప నిధులతో డ్రైనేజీ నిర్మాణం చేపట్టారని, కానీ గతంలో అదే ప్రక్కన డ్రైనేజీ నిర్మాణం చేపట్టినట్లు పంచాయతీ పాలకులు తెలపలేదని ప్రస్తుతం ఆ కాలువ పూడ్చుకుపోవడంతో కాలువ కనిపించలేదని ఈ విషయమై ఇంజనీరింగ్ అసిస్టెంట్‌ను అడగాలని చెప్పారు. అలాగే ఇంజనీరింగ్ అసిస్టెంట్ సురేష్ ను అడగ్గా తాను వావిలపాడు సచివాలయానికి ఇన్చార్జిగా బాధ్యతలు తీసుకు న్నానని ఆర్డబ్ల్యూఎస్ జేఈ కొలతలు వేయడం జరిగిందని నాకు చెప్పగా నేను పనులను పర్యవేక్షించానని గతంలో కాలువ నిర్మాణం జరిగినట్లు నాకు తెలియదని తెలిపారు.

విజ్ఞానశాస్త్ర ప్రదర్శనలో సీతం విద్యార్థులు రోబోట్స్, డ్రోన్ ప్రదర్శన

విశాలాంధ్ర-విజయనగరం టౌన్ : శ్రీశ్రీశ్రీ పైడితల్లి అమ్మవారు సిరిమాను ఉత్సవాల్లో భాగంగా జిల్లా వ్యాప్తంగా విజ్ఞానశాస్త్ర ప్రదర్శనలు ను కోట లో ఉన్న ఎం ఆర్ ఎడ్యుకేషనల్ సొసైటీ ప్రాంగణం లో నిర్వహించారు. అందులో భాగంగా అనేక విద్యా సంస్థలు నుంచి విద్యార్థి బృందాలు రూపొందించిన నమూనాలు ను ప్రదర్శించడం జరగింది.స్థానిక సీతం ఇంజనీరింగ్ కళాశాల నుంచి విద్యార్థులు ఇంటర్నెట్ ఆఫ్థింగ్స్ సాంకేతికతతో కూడిన రోబోటిక్ మోడల్,డ్రోన్ ఎలక్ట్రిక్ వాహనాలను ప్రదర్శించడం జరగింది .ఇటీవలే ఐకార రోబోటిక్ పరిశ్రమ మరియు సీతం ఇంజనీరింగ్ కళాశాల సంయుక్తం గా నూతన రోబోటిక్ ల్యాబ్ అలాగె డ్రోన్ టెక్నాలజీ ట్రైనింగ్ సెంటర్ శంఖుస్థాపన జరగింది. సీతం కళాశాల విద్యార్థులు చే నిజసమయంలో ప్రయోగాలు కోసం రూపొం దించిన ప్రోటోటైప్ రోబోట్‌లను, పర్యావరణ పరిస్థితులను పర్యవేక్షించగలిగి అనుగుణంగా వ్యవసాయ, యుద్ధ కాలంలో ఉపయోగపడే డ్రోన్ టెక్నాలజీ నమూనాలు ను మరియు అనేక సాంకేతిక అవసరాలలో ఉపయో గపడే విద్యుత్ వాహనాలను సీతం విద్యార్థులు ప్రదర్శించారు. ఈ రోబోట్‌లు ఐ.ఒ.టి సాంకేతికత యొక్క డేటాను సేకరించి, ప్రసారం చేయడానికి ప్రోగ్రామ్ చేయబడి ఉన్నాయి అని విద్యార్థులు తెలిపారు.నాల్గోవ తరగతి నుంచి ఇంజనీరింగ్ చదివే విద్యా ర్థులు, తల్లితండ్రులు వరకు ఆసక్తిగా ప్రదర్శనలను తిల కించి వారి సాంకేతిక సందే హాలను విద్యార్థి బృందాలు ను అడిగి తెలుసుకున్నారు. ఈ ప్రదర్శనలో జిల్లా విద్యా శాఖ అధికారి బి. లింగేశ్వర రెడ్డి విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ "విజ్ఞాన యాత్ర యొక్క ప్రయోగ ఉపయోగ ప్రాధాన్యత కొరకు రోబోటిక్స్ మరియు డ్రోన్ మోడల్‌లను ప్రదర్శిం చడం ద్వారా సాంకేతికతను ఆలోచనాత్మకంగా ఉపయోగించి నప్పుడు, అభ్యాస అనుభవాన్ని ఈ ప్రదర్శనలు విజ్ఞాన విద్య మెరుగుపరచడానికి ఒక శక్తివంతమైన సాధనం కాగలదనే ఆలోచనను ఇది బలపరుస్తుంది అని అలాగే కాంపీటీషన్ లో భాగంగా పాఠశాలలు, ఇంజనీరింగ్ కళాశాల విద్యార్థులు ఆకర్షణ కలిగించేలా విధంగా ఇది ఒక అద్భుతమైన ప్రదర్శ న అని అభినందించారు . అలాగే ఈ కార్యక్రమం లో సీతం విద్యాసంస్థల డైరక్టర్ డాక్టర్ మజ్జి శశి భూషణరావు ప్రదర్శనను ఉద్దేశిస్తూ " విద్యా రంగంలో రోబోటిక్స్ మరియు ఐ.ఓ.టి యొక్క వినూత్న వినియోగం పట్ల అపారమైన ప్రశంసలను వ్యక్తం చేశారు. రానున్నరోజుల్లో విద్యార్థులు సంక్లిష్టమైన విషయాలను నేర్చుకునే మరియు గ్రహించే విధానాన్ని విప్లవాత్మకంగా మార్చగల సామర్థ్యాన్ని ఇటువంటి కార్యక్ర మాలలో కలిగి ఉన్నాయని తెలుపుతూ పాల్గొన్న ఇతర కళాశాల నుంచి వచ్చిన విద్యార్థులకు అభినందనలు తెలి పారు. ఈ కార్యక్రమంలో సీతం కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ డి వి రామమూర్తి, డీన్ డాక్టర్ నరేంద్ర, ఇతర ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

కాసుల వేటలో పిఆర్ ఇంజనీరింగ్ సిబ్బంది

వైకాపా సర్పంచ్ ఎదురైన సంఘటన

పి ఆర్ డి ఇ పై కేరంగి సర్పంచ్ లచ్చయ్య ఆరోపణ

బిల్లులు కానీ సిసి రోడ్డు నిర్మాణాన్ని చూపిస్తున్న సర్పంచ్ లచ్చయ్య

విశాలాంధ్ర-పాచిపెంట : అవినీతి రహిత పాలనే జగనన్న ప్రభుత్వ ముఖ్య ఉద్దేశమని ఒకపక్క ప్రకటనలు గుప్పిస్తున్న మరోపక్క లాంచాల పెడితే బధిస్తుంది. ఒక ప్రక్క గిరిజన అభివృద్ధికి, సంక్షేమానికి ప్రభుత్వం పెద్దపీట వేస్తోంది. మరో ప్రక్క ప్రభుత్వానికి చెడ్డ పేరు తెస్తున్నది అధికారులేనని పాచిపెంట మండలంలో గిరిజన సర్పంచులు ఆవేదనతో కూడుకున్న ఆరోపణ చేస్తున్నారు. బిల్లులు చెల్లింపులు ఆలస్యం అయినప్పటికీ,కష్టకాలంలోమేమంతా ఉన్నప్పుడు కూడా అధికార పార్టీ సర్పంచులమైన మేము సిమెంట్ రోడ్డు పనులు, సచివాలయం, రైతు భరోసా కేంద్రాల నిర్మాణం పనులు చేపడుతుంటే పంచా యితీ రాజ్ శాఖ అధికారులు లంచాల కోసం మమ్మల్ని వేధిస్తున్నారని ఆదివారం నాడు కేరంగి సర్పంచ్ సోముల లచ్చయ్య పత్రికా సమావేశంలో ఆరోపణలు చేశారు. ఆయన విలేకరుల ముందు ఆవేదన వ్యక్తం చేయడం వర్ణనా తీతం. బిల్లులు చెల్లింపుల్లో జాప్యం చేస్తున్నప్పటికీ అప్పులు చేసి సంధ్యాడ వలస గిరిజన గ్రామంలో పంచాయతీరాజ్ శాఖ ద్వారా 170 మీటర్ల పొడవు సిమెంట్ రహదారి నిర్మాణం చేపట్టామని సర్పంచ్ లచ్చయ్య విలేకరులు తెలిపారు. జిల్లా కలెక్టర్ నిధులు జాతీయ గ్రామీణ ఉపాధి పథకం ద్వారా 5 లక్షల 25 వేలు రూపాయలు, మండల పరిషత్తు జాతీయ గ్రామీణ ఉపాధి పథకం ద్వారా 4 లక్షల రూపాయలు నిధులు మొత్తంగా 9.25 లక్షల రూపాయలు ప్రభుత్వం కేటాయించగా రహదారి నిర్మాణం పూర్తి చేయడం జరిగిందనిఆయన తెలిపారు. పనులు పూర్తయిన వెంటనే సంబంధిత పంచాయతీరాజ్ శాఖ ఏఈ,డిఇ ల దగ్గరకు వెళ్లి బిల్లు చేయమని కోరగా మాకు లంచం ఇస్తే గాని బిల్లులు చెల్లింపులు జరగవని డి ఇ చిన్నంనాయుడు కరా ఖండిగా చెప్పడంతో చేసేది లేక రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి రాజన్న దొరకు సమస్యను వివరించగా పరిష్కరిస్తామని చెప్పి హామీ ఇచ్చారని అన్నారు. అయినప్పటికీ,2 నెలలు గడిచినప్పటికీ ఇంతవరకు కనీసం ఎం బుక్ చేయలేదని ఆవేదన వ్యక్తం చేశారు. గతంలో చేపట్టిన పనులకు పర్సంటేజ్లు ఇచ్చామని, ప్రస్తుతం మా దగ్గర డబ్బులు లేకపోవడంతో లంచం ఇవ్వలేకపోయామని,కారణంగా మా బిల్లులు చెల్లింపుల్లో రాజకీయం చేస్తున్నారని, ఆవేదన వ్యక్తం చేశారు. గిరిజన గ్రామాల్లో పనులు చేపట్టడమే కష్టమైనప్పటికీ ప్రభుత్వం ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి, డిప్యూటీ సీఎం రాజన్న దొర ఆదేశాల మేరకు రహదారులు, సచివాలయం పనులు చేపడుతున్నప్పటికీ సంబంధిత ఇంజనీరింగ్ అధికారుల అవినీతి, అక్రమాలకు తాము బలైపోతున్నామని సర్పంచ్ లచ్చయ్య ఆవేదన వ్యక్తం చేశారు.సిమెంట్ రహదారి పనులు నాణ్యతగా ఉన్నాయని, నిబంధనల మేరకే పనులు చేపట్టామని, పనులు చేపట్టినప్పుడు ఇంజనీరింగ్ సిబ్బంది ఉన్నారని పనులు చేపట్టి రెండు నెలలు కావస్తున్నప్పటికీ పనుల్లో ఏటువంటి లోపాలు కనిపించలేదని అయినప్పటికీ సంబంధిత డి ఇ చిన్నం నాయుడు పర్సంటేజ్ ల కోసం మమ్మల్ని వేధిస్తున్నారని ఇలాగైతే ప్రజల నుంచి వ్యతిరేకత వస్తుందని లచ్చయ్య ఆవేదన చెందారు. డిప్యూటీ సీఎం రాజన్నదొర స్పందించి వెంటనే మా సమస్యను పరిష్కరించాలని, సంబంధిత డీఇ చిన్నం నాయుడు శాఖాపరమైన చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు. ఈ విషయంపై సీఆర్‌డీఏ చిన్నం నాయుడు ను వివరణ కోరేందుకు ప్రయత్నించగా ఫోను అందుబాటులో లేదు.

నిజంగెలవాలి -కళ్ళు తెరిపిద్దాం

విశాలాంధ్ర-పార్వతీపురం: టీడీపి అదినేత చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్టును నిరసిస్తూ జగనాసుర చీకటి పాలనకు నిరసనగా కల్లుకు గంతలు కట్టు కొని నిజంగెలవాలని నినాదాలు చేస్తూ టీడీపీ మాజీ ఎమ్మెల్యే బొబ్బిలి చిరంజీవిలు నిరసన కార్యక్రమాన్ని ఆదివారం రాత్రి కృష్ణపల్లి గ్రామంలో నిర్వహించారు. రాష్ట్ర టీడీపి పిలుపు మేరకు నిర్వహించామని చెప్పారు. అర్ధనగ్న ప్రదర్శనతో నినాదాలు చేస్తూ కార్య క్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రెడ్డి శ్రీనివాసరావు తదితర టీడీపీ నాయకులు, కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

అయ్యప్ప మాలధారణలో అసంఖ్యాక భక్తులు

పుణ్యగిరిలో జోరుగా కరకవలస భక్తుల మాలధారణలు

విశాలాంధ్ర-వేపాడ: మండలంలోని పలు గ్రామాలకు చెందిన అసంఖ్యాక భక్తులు అయ్యప్ప మాలధారణాలకు ఆదివారం శ్రీకారం చుట్టారు. శృంగవరపుకోట పట్టణంలో పుణ్యగిరి దేవాలయంలో సీనియర్ గురుస్వామి మణికంఠ స్వామి సారథ్యంలో వేపాడ మండలం బానాది గ్రామానికి చెందిన గాజువాక శ్రీనగర్ నివాసి దుద్దు దాలన్న గురుస్వామి నేతృత్వంలో కరకవలస గ్రామానికి చెందిన దుల్ల అప్పన్న, చంద్రరావు స్వాముల సాన్నిహిత్యంలో సుమారు 15 మంది భక్తులు మాలధారణకు స్వీకారం చుట్టారు.అలాగే మండలంలో ఇప్పటికే విజయదశమి అనంతరం అనేకమంది భక్తులు అయ్యప్ప మాలధారణ చేయగా ఇంకా కొంతమంది భక్తులు అయ్యప్ప మాలధారణ చేసేందుకు సన్నాహాలు జరుగుతున్నాయి.

తాగునీటి వృధా పై చర్యలు చేపట్టండి

విశాలాంధ్ర-బొబ్బిలి: పట్టణం టెలిఫోన్ ఎక్స్ఛేంజ్ కార్యాలయం ఎదురుగా తరచుగా పైపులైను లీక్ అవుతూ ప్రాణదారమైన త్రాగునీరు వృధాగా పోతూ రోడ్డంతా నీటితో నిండిపోవడంతో ద్విచక్ర వాహన దారులు, పాదచారులు రోడ్డుపై వెళ్లడానికి తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. మున్సిపల్ కమిషనర్ శ్రీనివాసరావు త్రాగునీరు వృధా కాకుండా నివారణ చర్యలు చేపట్టాలని పట్టణ ప్రజలు ప్రజాసంఘాలు కోరుతున్నారు.

శ్రీ సిద్ధి వినాయక యువజన సంఘం ఆధ్వర్యంలో ప్రహరీ నిర్మాణం

విశాలాంధ్ర -కొత్తవలస: మండలంలోని మేజర్ పంచాయతీ పరిధి పాత సుంకరపాలెం గ్రామంలో శ్రీ సిద్ధి వినాయక యువజన సంఘం ఆధ్వర్యంలో శ్రీశ్రీశ్రీ బంగారమ్మ తల్లి ప్రహరీ నిర్మాణం 250000 రూపాయలతో నిర్మించారు. ఆ సంఘ అధ్యక్షులు బెహరా హరిబాబు ఆధ్వర్యంలో కమిటీ పెద్దలు పెదిరెడ్ల సూరిబాబు (ప్రెస్), బెహరా విష్ణు, పెదిరెడ్ల కనక రావాలు, గౌరవాధ్యక్షులు బెహరా నాగేశ్వరరావు, లెంక ఈశ్వరరావు, బెహరా పరమేశ్వరరావు, పాలకవర్గ సభ్యులు, సంఘ సభ్యుల ఆర్థిక సహాయ సహ కారాలతో ఈ ప్రహరీ నిర్మాణం పూర్తయినట్లు అధ్యక్షులు హరిబాబు తెలిపారు. కార్యక్రమంలో మేజర్ పంచాయతీ ఉపసర్పంచ్ పెనగంటి మంగ వేణి, చెల్లయ్య పాల్గొని ప్రహరీ నిర్మాణం నిమిత్తం 20000 రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు. వీరికి సంఘం తరపున ధన్యవాదాలు తెలిపారు.

పార్వతీపురం టిడిపి అధ్యక్ష కార్యదర్శులుగా బోనుచంద్రమౌళి, గౌరజాన చంద్రమౌళిలు

విశాలాంధ్ర-పార్వతీపురం: పార్వతీపురం మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడుగా బోను దేవిచంద్ర మౌళి (చంటి), సెక్రెటరీగా గౌరజాన చంద్రమౌళి లను నియమిస్తూ టీడీపీ ఇంచార్జి బోనెల విజయ్ చంద్ర శనివారం ప్రకటించారు. ఇంతవరకు టీడీపీ అధ్యక్షుడిగా ఉన్న దొగ్గ మోహన్ 1998 డిఎస్సీకు ఎంపికైన సంగతి తెలిసిందే.ఇంతవరకు కార్యదర్శిగా ఉన్న బోను దేవీచంద్రమౌళినీ అధ్య క్షుడుగా చేయడంతోపాటు సూడిగాం గ్రామానికీ చెందిన టీడీపీ సీనియర్ నాయకుడు గౌరజాన చంద్రమౌళిని పార్టీ ప్రధాన కార్యదర్శిగా నియ మించారు. వారిద్దరు ఎంపిక పట్ల నియోజక వర్గంలోని టీడీపీ నాయకులు కార్యకర్తలు అభిమానులు హర్షం వ్యక్తంచేశారు. తమకు అప్పగించిన బాధ్యతలను సక్రమంగా నిర్వర్తించి రానున్న ఎన్నికలలో టీడీపీ విజయం సాధించడం కోసం నిరంతరం కృషి చేస్తామని చెప్పారు. అందరినీ సమన్వయం చేసుకొని పార్టీ బలోపేతంపై ప్రత్యేక దృష్టి సారిస్తామని చెప్పారు.వారిని పలువురు కలసి అభినందించారు.

టీడీపీ తరుపున ఎమ్మెల్యేగా పోటీ చేస్తా

నియోజక వర్గ ఇంచార్జి బోనెల

విశాలాంధ్ర-పార్వతీపురం: రానున్న సాధా రణ ఎన్నికలలో పార్వతీపురం నియోజక వర్గం నుంచి టీడీపీ తరుపున ఎమ్మెల్యేగా తానేపోటీ చేస్తానని, ఇందులో ఎటువంటి సందేహం చెందాల్సిన అవసరం లేదని నియోజకవర్గ టీడీపి ఇంచార్జి బోనెల విజయ్ చంద్ర తెలిపారు. శనివారం పట్టణంలోని లయన్స్ క్లబ్లో టీడీపీ నియోజకవర్గ కీలకనాయకులు, అధ్యక్షులు, బూత్ ఇంచార్జిలు, క్లస్టర్ ఇంచార్జిలు తదితరులతో కలిసిఓటరు పరిశీలనపై, పార్టీ బలోపేతంపై అవగాహనసమావేశాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ తనపై లేనిపోని మాటలను ఇటీవల కాలంలో కొంతమంది ప్రచారం చేయడంతో సున్నితంగా హెచ్చరికలు చేశారు. టీడీపీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడు పార్వతీపురం విచ్చేసిన సందర్భంగా ఆయనే స్వయంగా బహిరంగ సభలో తనను పార్వతీపురం టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థిగా ప్రకటిస్తే ఇప్పుడు కొంతమంది కావాలనే తప్పుడు సంకేతాలు ఇస్తూ మాటలు ఆడటం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. తాను నిరంతరం కష్టపడి పనిచేస్తూ, అందరినీ సమన్వయం చేసుకొని పార్టీ బలోపేతం కోసం కృషి చేస్తున్నట్లు తెలిపారు.ఎన్నికలు దగ్గరపడుతున్న తరుణంలో అంతా కలిసికట్టుగా ఉండి పార్టీ బలోపేతం కోసం పనిచేయాలని పిలుపు నిచ్చారు. పార్టీ బలోపేతం, చంద్రబాబును ముఖ్యమంత్రిగా చేయడమే మనందరి ముందున్న ప్రధాన లక్ష్యమని తెలిపారు. పార్టీకీ వ్యతిరేఖంగా ఎవరు ప్రవర్తించిన తగుచర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.ఇటీవల కాలంలో టీడీపీ అధినేత చంద్రబాబుకు సంఘీభావాన్ని ప్రకటించి పెద్ద ఎత్తున కార్యక్రమాలు విజయవంతంగా నిర్వహించామని, ఇదే రీతిలో ముందు ముందు అంతా కలిసికట్టుగా పనిచేసి రానున్న ఎన్నికల్లో టీడీపీ అధినేత చంద్రబాబును ముఖ్యమంత్రిగా చేసేందుకు కృషి చేయాలని కోరారు.ఈకార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ జగదీష్, మాజీ ఎమ్మెల్యే బొబ్బిలి చిరంజీవులు,పరిశీలకులు, మూడుమండలాల అధ్యక్ష కార్యదర్శులు,పురపాలక సంఘం అధ్యక్షుడు ,నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

పలు గ్రామాలలో నందెన్న పండుగ పూజలు

విశాలాంధ్ర- సీతానగరం: మండలంలో పలు గ్రామాల్లో గౌరీ పౌర్ణమి వేడుకలు ఘనంగా జరుగు తున్నాయి. భక్తులు భక్తిశ్రద్ధలతో పూజలు చేస్తున్నారు. పార్వతీ పర మేశ్వరులను, గౌరమ్మ దేవతకు పూజలు చేస్తు న్నారు. సస్యశ్యామలంగా పంటల పండాలని, అందరూ సంతోషంగా ఉండాలని పూజలు చేస్తున్నట్లు భక్తులు తెలిపారు. అప్పయ్యపేటలో ఎంపిటిసి బురిడి సూర్యనారాయణ తదితరులు పాల్గొని పూజలు చేశారు.

తోటపల్లి శ్రీ వేంకటేశ్వరస్వామి ఆలయ పునర్నిర్మాణంకు దాతలు సహకారాన్ని అందించండి: కమిటీ సభ్యుల విజ్ఞప్తి

విశాలాంధ్ర-గరుగుబిల్లి: ఉత్తరాంధ్రలోచిన్న తిరుపతిగా, లక్షలాది భక్తుల ఆరాధ్య దైవంగా విరాజిల్లిన తోటపల్లిలోని శ్రీశ్రీశ్రీ వేంకటేశ్వరస్వామి దేవాలయం పునర్నిర్మాణ పనులు ముమ్మరంగా జరుగుతున్నాయి. ప్రధాన గోపురంతో పాటు సాక్షి గణపతిగుడి, అభయాంజనేయస్వామి గుడి,ఐదుఅంతస్తుల రాజ గోపురం, పుట్టు దేవునిగుడి,120 స్తంభాలతో ప్రాకార మండపం,పుజారుల వసతి గృహాలు, శ్రీనివాస కళ్యాణమండపం, రామాలయ మరమ్మత్తులు జరుగు తున్నాయని తోటపల్లి దేవాలయ అభివృద్ధి సేవా ట్రస్టు సభ్యులు అంటున్నారు. దీని కోసం. విరాళాలు ఇచ్చి ఈమహత్తర కార్యక్రమంలో భాగస్వాములు కావాలని వారు కోరుతున్నారు.

రామాలయ నిర్మాణం పరిశీలించిన కిషోర్ దేవ్

విశాలాంధ్ర-కురుపాం: కేంద్ర మాజీ మంత్రి ,వైరిచర్ల కిషోర్ చంద్ర దేవ్ శివన్నపేటలో నిర్మాణం జరుగుతున్న రామాలయం ను శనివారం సందర్శించారు. ఈసందర్భంగా ఆయన ఆలయ నిర్మాణం వివరాలు కమిటీ ను అడిగి తెలుసుకున్నారు. ఆర్కిటెక్చర్ ప్లాన్ పరిశీలించి పలు సూచనలు చేశారు. కార్యక్రమంలో కమిటీ సభ్యులు పాల్గొన్నారు. అలాగే యువ నాయకులు పరిశీలించారు.

లేడీస్ రిక్రియేషన్ క్లబ్ లో ఘనంగా సాహిత్య కార్యక్రమాలు

- 80 మంది కవులతో కవి సమ్మేళనం
- లయన్స్ క్లబ్ లో దుమ్మురేపుతున్న జానపద కళాకారులు
- కోట లో విజ్ఞానాన్ని రేకెత్తించే డ్రోన్ టెక్నాలజీ
- అయ్యకోనేరు లో ఉత్తరాంధ్రా పడవల పోటీలు

విశాలాంధ్ర-విజయనగరం: లేడీస్ రిక్రియేషన్ క్లబ్ లో ప్రారంభం రోజున 80 మంది కవులతో కవి సమ్మేళనం నిర్వహించారు. సంస్కృత కళాశాల ప్రిన్సిపాల్ జనార్ధన రావు , కవులు జక్కు రామకృష్ణ, చీకటి దివాకర్, మింది విజయ మోహన రావు, సూర్య లక్ష్మి, చంద్రిక, చివుకుల శ్రీ లక్ష్మి, బాలకృష్ణ , తదితరుల ఆధ్వర్యం లో జరిగిన కవి సమ్మేళనం లో కవులను ఘనంగా సన్మానించారు. అనంతరం 108 మంది సాహితీమూర్తుల విరచిత రచనా సమాఖ్య వారి గురు బ్రహ్మ పుస్తకాన్ని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమం లో వేదిక ఇంచార్జ్ లు స్కిల్ డెవలప్మెంట్ అధికారి గోవింద రావు, డైట్ ప్రిన్సిపాల్ తిరుపతి నాయుడు, రాజం డిగ్రీ కాలేజీ ప్రిన్సిపాల్ స్వప్న హైందవి తదితరులు పాల్గొన్నారు.

లయన్స్ క్లబ్ లో జానపద కళలైన గొల్లుపల్లి సత్యరావు, పులివేషాలు, కర్ర సాము, డప్పు నృత్యం, నవ దుర్గల నృత్యాలు, రేలా రేలా రె ఫోక్ ఆర్కెస్ట్రా , థింశ నృత్యం గిరిజన నృత్యాలు హెూరెత్తించాయి. అనంతరం వేదిక ఇంచార్జ్ లు భూగర్భ జల శాఖ డి డి దుర్గా ప్రసాద్, బి.సి.వెల్ఫేర్ అధికారి యశోదన రావు తదితరులు కళాకారులను ఘనంగా సన్మానించారు. కోట లో ఏర్పాటు చేసిన సైన్సు ఫేర్ విజ్ఞానాన్ని పెంచేలా సాగుతున్నాయి. ఆంధ్ర యూనివర్సిటీ కి చెందిన ఇన్నోవేషన్ డిపార్టుమెంటు ఆఫ్ డ్రోన్ టెక్నాలజీ, సీతం కళాశాల ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన పలు సాంకేతిక పరికరాలు విద్యార్థులను ఆకర్షిస్తు న్నాయి. వ్యవసాయం లో పురుగు మందులు, ఎరువులను పిచికారీ చేయడానికి వినియోగించే మల్టీ పర్పస్ డ్రోన్, ఎలక్ట్రిక్ ఆటో ఎకో ఫ్రెండ్లీ ఎలక్ట్రిక్ సైకిల్ , భారీ పరిశ్రమలకు ఉపయోగపడే పెడల్ ఫాన్స్, ఆటోమేటిక్ పార్కింగ్, బ్రేకింగ్ సెన్సార్ రోబోట్, నిర్మాణాల్లో వినియోగించడానికి ఉపకరించే స్కై రైజర్, ఆపత్రులలో వినియోగించడానికి ఉపకరించే పుల్ అప్ రోబోట్ , రోబోటిక్ క్రేన్, ఫ్లాగ్ హెూస్టింగ్ రోబోట్ తదితర పరికరాలు ప్రదర్శించారు. ప్రభుత్వ ఐ.టి.ఐ విద్యార్థులు వేస్ట్ తో తయారు చేసిన బొమ్మలను, చిన్న చిన్న వస్తువులను ప్రదర్శించారు. స్థానిక అయ్యకోనేరు లో క్రీడల శాఖ ద్వారా ఉత్తరంధ్రా పడవల పోటీలు నిర్వహించారు. 5 జిల్లాలకు చెందిన 60 మంది ఈ పోటీలలో పాల్గొన్నారు. సాయంత్రం వరకు ఫైనల్స్ నిర్వహించారు. మెకానికల్ బోటు సెయిలింగ్ లో ఉత్తరాంధ్రా జిల్లాల తో పాటు తూర్పు, పచ్చిమ గోదావరి జిల్లాల వారు కూడా పాల్గొన్నారు. రాజీవ్ క్రీడా ప్రాంగణం లో ఉత్తరాంధ్ర కబాడీ, వాలీ బాల్ పోటీలు జరిగాయి. విజేతలను ప్రకటించవలసి ఉంది.

విశాలాంధ్ర

టీడీపీ జనసేనదే విజయం : ఉత్తరాంధ్ర టీడీపీ ఇన్ఛార్జ్ బుద్ధా వెంకన్న

విశాలాంధ్ర - విజయనగరం : విజయనగరం జిల్లాకు మంచికి ఎంత ప్రత్యేక స్థానం వుందో చెడుకు అంతే ప్రత్యేక స్థానం వుందని ఉత్తరాంధ్ర టీడీపీ ఇన్ఛార్జ్ బుద్ధా వెంకన్న అన్నారు. జిల్లా లో కంపెనీలు రావడంలేదని వచ్చాయని చెపుతున్న కంపెనీలన్నీ పేపర్ మీదవేననీ విమర్శించారు. ఉమ్మడి విజయనగరం జిల్లా టిడిపి ,జనసేన సమన్వయ సమావేశం ఆదివారం విజయనగరంలో పట్టణంలో జరిగింది.. అనంతరం జరిగిన మీడియా సమావేశంలో బుద్ధా వెంకన్న మాట్లాడుతూ విజయనగరంలో ఎక్కడ లే అవుట్ వేసినా కమిషన్లు తీసుకునేవారు. భూములు కబ్జా చేసే డిప్యూటీ ఇక్కడున్నారన్నారు.వైసీపీ కొత్త దొంగనాటకానికి తెరలేపుతోందన్నారు. మైకులముందు నా ఎస్ సి,నా బిసి,నా మైనార్టీ అంటారనీ,పదవులకు మాత్రం నా రెడ్డి అంటున్నారనన్నారు. వైసీపీ నాయకుల మాటలు వినడానికి ప్రజలు రావడం లేదనీ,అక్కడక్కడ వచ్చినా నాలుగున్నరేళ్లలో ఏం చేసారనేది నిలదీయడానికే వస్తున్నారన్నారు. వైసిపికి ఒక పక్క జనం తిరగబడతారనే భయం మరోవైపు జనసేన టీడీపీ పొత్తు చూసి భయం పట్టుకుందన్నారు.జగన్ బి ఫారమ్ ఇచ్చినా పోటీ చేయలేని పరిస్థితి లో వైసిపి నాయకులున్నారని బుద్ధా వెంకన్న అన్నారు. కేంద్రమంత్రిగా, రాష్ట్ర మంత్రిగా అశోక్ గజపతిరాజు పనిచేసిన కాలంలో విజయనగరంలో ఒక్క అరాచకం లేదని ప్రస్తుతం అందుకు భిన్నంగా పరిస్థితి వుందన్నారు. వైసీపీ కి వత్తాసు పలికే అధికారుల వివరాలు రెడ్ డైరీలో రాయాలనీ జనసేన టిడిపి సమన్వయ సమావేశంలో నిర్ణయించామని ప్రకటించారు. అధికారం శాశ్వతంగా వుండదన్న విషయం అధికారులు గ్రహించా లన్నారు. రానున్నది టీడీపీ జనసేన ప్రభుత్వ మేనని తెలుసు కోవాలన్నారు. చంద్రబాబు నాయుడుని అక్రమంగా అరెస్ట్ చేసిన జగన్ అధికారులు ఫలితం అనుభవించక తప్పదన్నారు. ఎన్నికలు జరిగితే విజయనగరం లో ముదు ఓడిపోయేది మంత్రి, డిప్యూటీ స్పీకరేనని అన్నారు. ఈ సమావేశంలో అశోక్ గజపతిరాజు, కిమిడి నాగార్జున తదితర నాయకులు పాల్గొన్నారు.

తామరఖండి గ్రామంలో నందన్న ముగింపు మహోత్సవం

విశాలాంధ్ర - సీతానగరం : మండలంలోని తామర ఖండి గ్రామ ఆలయ కమిటీ ఆధ్వర్యంలో నందెన్న పండుగ ఘనంగా నిర్వహించారు. శనివారం రాత్రి మగింపు ఉత్సవాన్ని నిర్వహించారు. సర్పంచ్ లలితా వెంకట నాయుడు, పెద్దలు శ్రీరాములు శివున్నాయుడు(మాజీ సర్పంచ్), చినబాబు, రమేష్, వెంకటరమణ, ఆదినారాయణ, వెంకట నాయుడు, రామినాయుడు, సింహాచలం, సోమిరెడ్డి రమేష్, శంకర్ రావు (మాజీ సర్పంచ్), స్వామి నాయుడు, మన్మధరావు, శ్రీను, తిరుపతిరావు తదితరులు పాల్గొన్నారు. భక్తులు నందన్న నామస్మరణ చేస్తూ ప్రజలను కనువిందు చేసారు.

నిజం గెలవాలి : టీడీపీ ఇంచార్జి విజయ్

విశాలాంధ్ర - పార్వతీపురం : టీడీపి అదినేత చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్టును నిరసిస్తూ జగనాసుర చీకటి పాలనకు నిరసనగా కల్లుకు గంతలు కట్టుకొని నిజం గెలవాలని నినాదాలు చేస్తూ టీడీపీ నియోజక వర్గ ఇంచార్జి బోనెల విజయ్ చంద్ర తన కుటుంబ సభ్యులతో కలిసి నిరసన కార్యక్రమాన్ని ఆదివారం రాత్రి పార్వతీపురం నిర్వహించారు. రాష్ట్ర టీడీపి పిలుపు మేరకు నిర్వహించామని చెప్పారు. టీడీపి జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబుకు బెయిల్ మంజూరు చేయాలని, అతనిపై పెట్టిన అక్రమ కేసులను రద్దుచేయాలని డిమాండ్ చేశారు. నిజం గెలవాలని,చంద్రబాబు విడుదల కావాలని నియోజక వర్గంలోని ప్రజలంతా కోరుతున్నట్లు తెలిపారు.

ఉత్తరాంధ్ర ఖోఖో పోటీలు

విశాలాంధ్ర - విజయ నగరం టౌన్ : శ్రీ శ్రీ పైడితల్లి అమ్మవారి పండుగ సందర్భంగా ఏర్పాటు చేసిన విజయ నగరం ఉత్సవ లో బాగంగా ఉత్తరాంధ్ర ఖో ఖో పోటీలు రెండు రోజులు పాటు నిర్వహించారు . ఈ పోటీలలో ఏపీ పోలీస్ జట్టు మరియు విజయనగరం జిల్లా జట్లు సంయుక్త విజేతలు గా నిలిచాయి. వారికి పోలీస్ కాలేజ్ ప్రిన్సిపల్ ఆనంద్ బాబు సీఈవో రాంగోపాల్ చేతులు మీదుగా బహుమతులు అందజేశారు ఈ కార్యక్రమంలో కార్యదర్శి సత్యనారయణ. ఆర్గనైజింగ్ కార్యదర్శి గోపాల్, బొమ్మన రామారావ్.బాలకృష్ణ, మల్లికార్జున్.శ్రీను . సత్యనారయణ లు పాల్గొన్నారు.

నేడు వాహనాల వేలం

విశాలాంధ్ర - పార్వతీపురం టౌన్ : ప్రొహిభిషన్ మరియు ఎక్సైజ్ కేసుల్లో పట్టుబడిన 13 ద్విచక్ర వాహనములు బహిరంగ వేలం నిర్వహించుటకు స్పెషల్ ఎన్ఫోర్స్మెంట్ ఉన్నతాది , కారులు నిర్ణయించారని కావున డిపార్టు మెంటు వారు నిర్ణయించిన ధరావతు రూ. 2000/- ముందుగా చెల్లించి టోకెన్ తీసుకొని తే.30 వతేది ఉదయం 11 గంటలకు గంటలకు పార్వతీపురం స్పెషల్ ఎన్ఫోర్స్మెంట్ బ్యూరో స్టేషన్ ఆవరణలో జరుగు వేలం పాటకు హాజరు కావాలని స్పెషల్ ఎన్ఫోర్స్మెంట్ సర్కిల్ ఇన్స్పెక్టర్ ఉపేంద్ర కోరారు. సదరు అవకాశమును వేలం పాటదారులు వినియోగించు కోవాలన్నారు.

ఇండియా స్థానంలో భారత్ పేరు తగదు డిసిసి అధ్యక్షులు రమేష్ కుమార్

విశాలాంధ్ర - విజయనగరం టౌన్ : విద్యార్థులు చదువుకునే పాఠ్య పుస్తకాలపై ఇండియా పేరు స్థానంలో భారత్ అనే పేరును చేర్చడంతో పాటు భారతదేశ చరిత్రను వక్రీకరణకు పూనుకున్న నేషనల్ ఎడ్యుకేషనల్ రీచార్జ్ అండ్ ట్రైనింగ్ సిఫారు చేయడాన్ని కాంగ్రెస్ పార్టీ తీవ్రంగా వ్యతిరేకిస్తుందని జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రమేష్ కుమార్ తెలిపారు. ఆదివారం జిల్లా కాంగ్రెస్ కమిటీ కార్యాలయంలో మాట్లాడుతూ కేంద్రంలోని బిజెపి పార్టీ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ తీసుకున్నటువంటి ప్రజా వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా దేశంలోని ప్రతిపక్ష పార్టీలన్నీ కలిసి ఏర్పడిన కూటమి పేరును ఇండియా కూటమిగా నామకరణ చేసుకున్నప్పటి నుండి భారతీయ జనతా పార్టీ ప్రధానమంత్రి నరేంద్ర మోడీకి కంటిమీద కునుకు లేకుండా పోయిందని, దానిలో భాగంగానే ఇండియా పేరుపై రాద్ధాంతం చేస్తున్నారని ఆరోపించారు. భారతీయ జనతా పార్టీ పిల్లలు చదువుకునే పాఠ్య పుస్తకాలపై కూడా ప్రతాపం చూపడం దుర్మార్గం, శోచనీయమన్నారు చరిత్రను వక్రీకరణ చేయరాదని కాంగ్రెస్ పార్టీ డిమాండ్ చేస్తుందని రమేష్ కుమార్ పేర్కొన్నారు.

ఘనంగా గౌరీ పౌర్ణమి ఉత్సవాలు పలుగ్రామాల్లోసాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటు

గరుగుబిల్లి - విశాలాంధ్ర : మండల పరిధిలోని ఆయా గ్రామాల్లో గౌరీపౌర్ణమి ఉత్సవాలను ఘనంగా నిర్వహిస్తున్నారు. ఈ మేరకు మూడు రోజులపాటు గౌరీపౌర్ణమి ఉత్సవాలను నిర్వహిస్తున్నారు. ప్రతిష్టించిన ఈశ్వరుడు, పార్వతి, గంగాదేవి, ప్రతిమలకు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. గౌరీపౌర్ణమి ఉత్సవాలు మండల పరిధిలోని గరుగుబిల్లి,రావుపల్లి, రావివలస, నాగూరు, గొట్టివలస, శివ్వా కొత్తూరు, తదితర గ్రామాల్లో జరుగుతున్నాయి. మూడు రోజులపాటు గౌరీపౌర్ణమి ఉత్సవాలు నిర్వహించిన అనంతరం నిమజ్జనం చేయడం జరుగుతుందని నిర్వాహకులు తెలిపారు. అదేవిధంగా ఆయా గ్రామాల్లో సాంస్కృతిక కార్యక్రమాలను ఏర్పాటు చేశారు.

ఆకట్టుకున్న నాటికలు, ఏకపాత్రలు

విశాలాంధ్ర - విజయనగరం : విజయనగరం ఉత్సవాల్లో భాగంగా స్థానిక గురజాడ కళాక్షేత్రంలో ప్రదర్శించిన ఏకపాత్రాభినయాలు, సాంఘిక నాటకాలు ఎంతగానో ఆకట్టుకున్నాయి. వివిధ సామాజిక అంశాలపై స్థానిక నాటక సమాజాలు ప్రదర్శించిన అమ్మో బొమ్మ, రుణాల భందం, ఒక రాక్షసుడి కథ, ఆఖరి ఉత్తరం, శిక్ష, పుటుక్కు జరజర డుబుక్కుమే నాటికలు ఆలోచింపజేశాయి. చాసో స్మారక భవనంలో ప్రదర్శించిన ఏకపాత్రలు అలరించాయి. ఈ కార్యక్రమాలను వేదిక ఇంచార్జీ, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ డి.వెంకటేశ్వర రావు, ఉత్సవ కమిటీ సభ్యులు ఎస్.ఎస్.ఎస్. ఎస్.వి. ఆర్.ఎం.రాజు తదితరులు పర్యవేక్షించారు.

నిజం గెలవాలని కళ్ళకు గంతలు కట్టుకొని నిరసన తెలిపిన టీడీపీ నాయకులు

విశాలాంధ్ర - పార్వతీపురం/సీతానగరం/బలిజిపేట : టీడీపి అదినేత చంద్రబాబునాయుడు అక్రమ అరెస్టును నిరసిస్తూ జగనాసుర చీకటి పాలనకు నిరసనగా కల్లుకు గంతలు కట్టుకొని నిజం గెలవాలని నినాదాలు చేస్తూనియోజక వర్గంలోని మూడు మండలాల్లోని టీడీపీనాయకులు, కార్యకర్తలు అభిమానులు నిరసన కార్యక్రమాలు చేపట్టారు.ఆదివారం రాత్రి 7గంటల నుండి ఏడు గంటల ఐదు నిమిషాల వరకు రాష్ట్ర టీడీపి పార్టీ నేతలపిలుపు మేరకు నిరసన కార్యక్రమాలు నిర్వహించామని చెప్పారు. టీడీపి జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబుకు బెయిల్ మంజూరు చేయాలని, అతనిపై పెట్టిన అక్రమ కేసులను రద్దుచేయాలని డిమాండ్ చేశారు. నిజం గెలవాలని,చంద్రబాబు విడుదల కావాలని నియోజక వర్గంలోని ప్రజలంతా కోరుతున్నట్లు తెలిపారు.ఈకార్యక్రమంలో ఇంచార్జి విజయ్ చంద్ర, టీడీపి రాష్ట్ర అధికార ప్రతినిధి, మాజీఎమ్మెల్సీ జగదీష్ మూడు మండలపార్టీ అధ్యక్ష కార్యదర్శులు, కీలక నాయకులుబోను దేవీ చంద్రమౌళి, గొరజాన చంద్రమౌళి, జి.రవికుమార్, కొల్లి తిరుపతిరావు రౌతు వేణు గోపాల నాయుడు, పెంకి వేణు గోపాల నాయుడు, గొట్టాపు వెంకట నాయుడు, బార్నాల సీతారాం, నారాయణరావు తదితరులు పాల్గొన్నారు.

ఉత్తరాంధ్ర స్థాయి కబడ్డీ, వాలీబాల్ పోటీలను ప్రారంభించిన కోలగట్ల

విశాలాంధ్ర - విజయనగరం టౌన్ : శ్రీ పైడితల్లి అమ్మవారి జాతర నేపథ్యంలో స్థానిక రాజీవ్ క్రీడామైదానంలో ఉత్తరాంధ్ర స్థాయిలో కబడ్డీ, కనకల ఎర్రయ్య జ్ఞాపకార్థం వాలీబాల్ పోటీలను ఏపీ శాసనసభ ఉపసభాపతి, స్థానిక శాసనసభ్యులు కోలగట్ల వీరభద్రస్వామి ఆదివారం సాయంత్రం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రీడా రంగానికి చేయూతనందిస్తూ, క్రీడాకారులను ప్రోత్సహిస్తున్నామని తెలిపారు.ఈ స్టేడియం అభివృద్ధికి గతంలో తీసుకున్న చర్యలను ఆయన గుర్తు చేశారు. తండ్రి మీద అభిమానంతో ఉత్తరాంధ్ర స్థాయిలో వాలీబాల్ పోటీలను నిర్వహించడం అభినందనీయమన్నారు. ప్రతి ఒక్కరూ సంపాదించిన దాంట్లో సమాజం కోసం కొంత కేటాయించడం అలవాటు చేసుకోవాలని సూచించారు. వివిధ జిల్లాల నుంచి వచ్చిన క్రీడాకారులంతా మంచి క్రీడా స్ఫూర్తితో ఆడి విజేతలుగా వెళ్లాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో సెట్విజ్ సీఈవో రాంగోపాల్, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ ఎస్.వి.వి రాజేష్, వైఎస్ఆర్ సీపీ నగర అధ్యక్షులు ఆశపు వేణు, జిల్లా కబడ్డీ అసోసియేషన్ అధ్యక్షులు జి.ఈశ్వర్ కౌశిక్, కనకల కృష్ణ, కాళ్ల సూరిబాబు, వివిధ జిల్లాల కబడ్డీ, వాలీబాల్ క్రీడాకారులు పాల్గొన్నారు.

ఉమ్మడి విజయనగరం జిల్లాలో తెలుగుదేశం- జనసేనపార్టీల సమన్వయ సమావేశానికి తరలివెళ్ళిన నియోజక వర్గం నేతలు

విశాలాంధ్ర - పార్వతీపురం : ఆదివారం విజయనగరం జిల్లా కేంద్రంలో హెూటల్ మయూరలో మొదటి సారి జరిగిన ఉమ్మడి జిల్లాల టిడిపి నాయకులు జనసేన నాయకులు కలిసి నిర్వహించిన సమన్వయ సమా వేశానికి పార్వతీ పురం నియోజక వర్గంలోని టీడీపీ ఇంచార్జి బోనేల విజయ్ చంద్ర, మాజీ ఎమ్మెల్సీ ద్వారపురెడ్డి జగదీష్, మాజీ ఎమ్మెల్యే బొబ్బిలి చిరంజీవులు తదితరులు తరలి వెళ్ళారు. నవంబర్ 1 నుండి రెండు పార్టీలు కలిసి చేయబోయే కార్యక్రమాలు గూర్చి, వైఎస్ఆర్సిపి ప్రభుత్వం చేస్తున్న ప్రజా వ్యతిరేక కార్యకలాపాలు, దోపిడీలు, కక్ష సాధింపు చర్యలు ప్రజల్లోకి తీసుకెళ్లడం కోసం ఇరు పార్టీల నేతలు కలిసి సంయుక్త కార్యచరణ రూపొందించడం జరిగిందన్నారు. పార్వతీపురం మన్యం జిల్లాల్లోని పార్వతీపురం, కురుపాం, సాలూరు, పాలకొండ నియోజక వర్గాల నుండి కీలకనేతలు సమన్వయం సమావేశానికి వెళ్ళడం జరిగింది. ఇదిలా ఉండగా ఉమ్మడి జిల్లాలో గత 50 రోజులుగా టీడీపి అదినేత చంద్రబాబు నాయుడుకు సంఘీభావాన్ని ప్రకటిస్తూ నిర్వహిస్తున్న కార్యక్రమాలపై, చంద్రబాబు నాయుడు అరెస్టు అనంతరం పరిస్థితులు, పార్టీ బలోపేతంపై తీసుకుంటున్న చర్యలు తదితర అంశాలపై అన్ని నియోజక వర్గాల నేతలు ఒకరి కొకరు కలిసి మాట్లాడుకోవడం గమనార్హం.

త్వరితగతిన రోడ్లు నిర్మాణ పనులు ప్రారంభం : ఎమ్మెల్యే అలజంగి జోగారావు

విశాలాంధ్ర - సీతానగరం : పార్వతీపురం నియోజకవర్గంలోని బలిజిపేట మండలం నారాయణపురం గ్రామపంచాయతీలో మండల ప్రజా ప్రతినిధులు, స్థానిక నాయకులు, కార్యకర్తలుతో కలిసి గ్రామానికి ఆనుకుని ఉన్న సువర్ణముఖి నదిపై నూతనంగా నిర్మించినటువంటి వంతెన అనుసంధాన రోడ్డు నిర్మాణం పనులను ఎమ్మెల్యే జోగారావు ఆదివారం పరిశీలించారు.గత పర్యటనలో చెప్పిన విధంగా ఇప్పటికే రోడ్డు నిర్మాణం పనులు గుత్తేదారులు ప్రారంభంచేయగా, మరో రెండు రోజుల్లో పూర్తిస్థాయి నిర్మాణ పనులను ప్రారంభించి ఈవారంలోగా పూర్తి చేయడం జరుగుతుందన్నారు. అతి త్వరలో ఈ వంతెనను గ్రామంతో పాటు నియోజకవర్గ ప్రజలకు అంకితం చేయడం జరుగుతుందని ఎమ్మెల్యే తెలిపారు. గతంలో ప్రజలకు ఇచ్చిన మాట ప్రకారం వంతెన నిర్మాణం పూర్తి చేసే దశలో ఏన్ని అవరోధాలు, అడ్డంకులు ఎదురైనా సరే గుత్తేదారులనీ మార్చి మరీ నిర్మాణం పూర్తి చేసేదిగా తమ ప్రభుత్వం చర్యలు తీసుకోవడం జరిగిందని అందులో భాగంగా ఇప్పటికే వంద శాతం వంతెన నిర్మాణం పూర్తికాగా ఇరువైపులా గల అనుసంధాన రోడ్లో నిర్మాణం కూడా పూర్తిచేసి ఈ ప్రాంత ప్రజల చిరకాల కోరికకు వాస్తవ రూపం ఇస్తూ చరిత్రలో నిలిచిపోయే అభివృద్ధి కార్యక్రమం ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి నాయకత్వంలో వైసీపీ ప్రభుత్వంలో ఎమ్మెల్యేగా తన సారధ్యంలో పూర్తి చేయడం జరుగుతుందని ఎమ్మెల్యేతెలిపారు. ఈ పర్యటనలో ఎమ్మెల్యేతో పాటు జడ్పీటిసి అలజింగి రవికుమార్ స్థానిక ఎంపిటిసి అలజంగి రాజ్మోహన్, మండల పార్టీ అధ్యక్షులు పాలవలస మురళీకృష్ణ, వైసీపీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

పైడితల్లి ఉత్సవాలలో సోంపురం హైస్కూలు స్కౌట్ విద్యార్థులు

పధానోపాధ్యాయులు బీపీఏ రాజు

విశాలాంధ్ర - వేపాడ : విజయనగరం పైడితల్లి ఉత్సవాలలో మండలంలోని సోంపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన స్కౌట్ విద్యార్థులు పాల్గొన్నారని ప్రధానో పాధ్యాయులు బీపీఏ రాజు తెలిపారు. పాఠశాలకు చెందిన విద్యార్థులు ఎస్ అజయ్, ఎస్ యస్వంత్, ఎన్ లక్ష్మణ, ఆర్ ఎర్రునాయుడు తదితరులు పాఠశాల స్కౌట్ యూనిట్ నుండి పాల్గొనడం జరిగిందన్నారు. జిల్లా సాంస్కృతిక ప్రదర్శనలో భాగంగా జిల్లాలోని వివిధ విద్యా, సాంస్కృతిక విభాగలతో పాటు విజయనగరం భారత్ స్కౌట్ అండ్ గైడ్స్ తరుపున జిల్లా కమిషనర్ ఈ విజయకుమార్ కార్యదర్శి వి చిన్నంనాయుడు, పర్యవేక్షణలో శ్రీ కన్యకా పరమేశ్వరి కోవెల నుండి గురజాడ కళాక్షేత్రం వరకు జరిగిన ర్యాలీలో వివిధ స్కౌటింగ్ అంశాలను ప్రదర్శిస్తూ సోంపురం విద్యార్థులు పాఠశాలకు గుర్తింపు తెచ్చారని హెచ్ ఎం తెలిపారు.

మన్యం జిల్లా ఎజెఎసి చైర్మన్ కొండగొర్రి ధర్మారావు అధ్యక్షతన సమావేశం

విశాలాంధ్ర - బెలగాం : పార్వతీపురం మన్యం జిల్లా ఎజెఎసి చైర్మన్ కొండగొర్రి ధర్మారావు అధ్యక్షతన ఆదివారం స్థానిక గిరిజన భవనంలో అత్యవసర సమావేశం నిర్వహించారు. సమావేశంలో పలు అంశాలపై చర్చించారు. నవంబర్ 14వ తేదిన బిర్సాముండా 149వ జయంతిని పురస్కరించుకొని జిల్లా స్థాయిలో కమిటీలు ఏర్పాటు చేసి వివిధ కార్యక్రమాలు నిర్వహించాలని నిర్ణయించారు. రాష్ట్ర ఆదివాసీ జెఎసి పిలుపు మేరకు నవంబర్ 14,15 తేదీలలో జరగబోయే జాతీయ ఆదివాసీ బిర్సాముండా జయంతి వేడుకలు/జాతీయ సదస్సును పాడేరులో నిర్వహించుటకు సమాయత్త పరిచారు. అందుకు మండల స్థాయిలో ఆదివాసీ సమాజంలో సమావేశాలు జరిపి పెద్ద ఎత్తున భగవాన్ బిర్సాముండా ఆశయ సాధనకు అవగాహన కార్యక్రమాలు ఏర్పాటు చేయుటకు నిర్ణయం తీసుకోవడం జరిగింది. ఈ సందర్భంగా కరపత్రాలు గోడ పత్రికలను విడుదల చేశారు. కార్యక్రమంలో జెఎసి జాయింట్ సెక్రటరీ దుక్క సీతారాం, నిమ్మక జయరాజు, ఆరిక నీలకంఠం, ఎం. నారాయణరావు, మంచాల పారమ్మ, గౌరమ్మ జయన్న, పలువురు గిరిజన సంఘ నాయకులు పాల్గొన్నారు.

2024లో జరుగు ఎన్నికల్లో జగన్మోహన్ రెడ్డిని రెండోసారి ముఖ్యమంత్రిగా గెలిపించండి : ఎమ్మెల్యే శంబంగి

విశాలాంధ్ర - బొబ్బిలి : పట్టణ గ్రామీణ ప్రాంతాల్లో సంక్షేమ అభివృద్ధి పథకాలను అమలు చేస్తున్న రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డిని 2024 లో జరుగు ఎన్నికల్లో రెండోసారి ముఖ్యమంత్రిగా గెలిపించడానికి ప్రజల సహకారాలు అందించాలని ఎమ్మెల్యే శంబంగి వెంకట చిన్నప్పల నాయుడు పిలుపునిచ్చారు. ఆదివారం కోమటిపల్లి గ్రామ పంచాయతీ గ్రామ సచివాలయ కుమాందాన పేట గ్రామంలో గడపగడపకు మన ప్రభుత్వ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే శంబంగి మాట్లాడుతూ రాష్ట్రంలో అవినీతి రహిత పాలన అందిస్తున్న ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికి ప్రజలంతా అండగా ఉండాలని అన్నారు. ప్రతిపక్ష పార్టీలు చేస్తున్న విమర్శలను ప్రజలు ఖండించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే సోదరులు మండల వైయస్సార్ పార్టీ కాంగ్రెస్ అధ్యక్షులు శంబంగి వేణు గోపాల నాయుడు, దామోదర్ రావు , వంగపండు శ్రీరాముల నాయుడు, గొట్టాపు అప్పారావు తదితరులు పాల్గొన్నారు.

అఖిల భారత డ్వాక్రాబజార్కు విశేష స్పందన

విశాలాంధ్ర - విజయనగరం టౌన్ : స్వయం సహాయక సంఘాల మహిళలు తయారు చేసిన ఉత్పత్తులను ప్రోత్సహించి, ఆర్థికాభివృద్ధి సాధించే క్రమంలో విజయనగరం అంబేద్కర్ జంక్షన్, ట్యాంక్ బండ్ రోడ్డులో ఏర్పాటు చేసిన అఖిల భారత డ్వాక్రాబజార్లో దేశం నలుమూలల నుంచి విచ్చేసిన సభ్యులు తయారుచేసిన ఉత్పత్తులతో 250 కి పైగా ఏర్పాటు చేసిన స్టాల్స్ లో ఆభరణాలు, గృహాలంకరణలు, హస్తకళా వృత్తులు, తినుబండారాలతో సహా ఎన్నో రకాల వస్తువులతో డ్వాక్రాబజార్ దిగ్విజయంగా నిర్వహించడం జరుగుతుంది. ఈ డ్వాక్రా బజార్ ను గౌరవ విద్యాశాఖమంత్రి బొత్స సత్యనారాయణ 28వ తేదీన ప్రారంభించిన తరువాత రాత్రి 11 గంటలువరకు రూ. 12.30 లక్షలు విలువైన ఉత్పత్తులు అమ్మకాలు జరిగాయని, ఈ డ్వాక్రాబజార్ నవంబర్ 8వ తేదీ వరకు నిర్వహించడం జరుగుతుందని కావున అందరూ సందర్శించి ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఏ.కళ్యాణ చక్రవర్తి, ప్రాజెక్ట్ డైరక్టర్, డి.ఆర్.డి.ఏ. తెలిపారు.

బదిలీ ఆర్డీవో శేష శైలజకి ఘన సత్కారం నూతన ఆర్డీవో జయశ్రీకి స్వాగత సత్కారం

విశాలాంధ్ర - బొబ్బిలి : రెవిన్యూ డివిజనల్ అధికారిగా గత కొంతకాలం విధులు నిర్వర్తించి విశాఖపట్నం కలక్టరేట్ కి బదిలీపై వెళ్లిన పి శేష శైలజకు రోటరీ క్లబ్ ప్రతినిధులు ఘన సత్కారం చేశారు. ఆదివారం బొబ్బిలి రెవిన్యూ డివిజనల్ కార్యాలయంలో రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో వీడ్కోలు కార్యక్రమం ఏర్పాటు చేశారు. రోటరీ క్లబ్ అధ్యక్షులు జెసి రాజు కార్యదర్శి శ్రీహరి, కోశాధికారి శ్రీనివాసన్ పాల్గొని రెవిన్యూ డివిజనల్ అధికారి శేష శైలజను దుస్సాలువాతో సత్కరించి జ్ఞాపికను అందించారు. ఈ సందర్భంగా జెసి రాజు మాట్లాడుతూ రెవిన్యూ సబ్ డివిజనల్ అధికారిణిగా ఉన్నతమైన సేవలను అందించారని, రోటరీ నిర్వహించిన సేవ మరియు అవగాహన కార్యక్రమాలలో పాల్గొని మంచి సందే శాలను అందించారని అన్నారు. అలాగే నూతనంగా బొబ్బిలి రెవిన్యూ డివిజనల్ అధికారిగా బాధ్యతలు చేపట్టిన ఎ.జయశ్రీకి స్వాగతం పలుకుతూ పట్టుకండువాతో సత్కరించి జ్ఞాపికను అందించారు. పేదలు, రైతులుకున్న భూ సమస్యలను పరిష్కరిస్తూ మంచి పాలనాదికారిణిగా ప్రజల హృదయాలలో సుస్థిర స్థానం పొందాలని ఆకాంక్షించారు.రోటరీ నిర్వహించే సేవా కార్యక్రమాల్లో పాల్గొని పేద, బడుగు, బలహీన వర్గాలు ప్రజలకు సేవాలందించాలని కోరారు.

వీవోఏ సంఘం జిల్లా విస్తృత స్థాయి సమావేశం

విశాలాంధ్ర - బెలగాం : స్థానిక సుందరయ్య భవనంలో ఆదివారం వివోఏ సంఘం జిల్లా విస్తృతస్థాయి సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి విచ్చేసిన సిఐటియు రాష్ట్ర కార్యదర్శి కె. సుబరవమ్మ మాట్లాడుతూ వివోఏలు కాల పరిమితి సర్క్యులర్ రద్దు చేయాలని అలాగే హెచ్ఆర్ పాలసీ అమలు చేయాలని వాటితో పాటు 10 లక్షల గ్రూప్ ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పించాలని, వివోఏల మెర్జ్ ఆపాలని అన్ని రకాల బకాయిలు చెల్లించాలని, లోకో యాప్ వర్క్ కోసం 5జి మొబైల్ ప్రభుత్వమే ఇవ్వాలన్నారు. వాలంటరీ ఐడితో వివోఏతో పని చేయించరాదని వివోఏ ఐడి ద్వారా పని చేయించాలని, 15 సంఘాల లోపు ఉన్న వేతనాలు చెల్లించాలని, వివోఏల మెర్జ్ వలన ఉపాధి కోల్పోయిన వివోఏ లకు నష్ట పరిహారం చెల్లించాలని, మహిళ మార్టులలో సరుకుల విత్తనాలు గొర్రెలు మేకలు కోళ్ళ గేదెలు లాంటివి పొదుపు సంఘాల మహిళలతో బలవంతంగా పంపించే పద్ధతిని ఆపాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో వివోఏ జిల్లా అధ్యక్ష, కార్యదర్సులు ధర్మారావు వాటికి సుందరావు పలువురు వివోఏలు సిఐటియు కోశాధికారి గొర్లి సన్యాసిరావు ఇంద్ర పాల్గొన్నారు.